# "అభిరుచితో చదువును చదువుకునే విద్యార్థులు ఎప్పుడూ ఏ సబ్జెక్టులోనూ ఫెయిల్ అవ్వలేరు, ఫెయిల్ అవ్వడము అంటే ఫీల్ అవ్వడము"

ఓం శాంతి. అందరూ బాప్‌దాదా నుండి ముందుగా దృష్టిని పొందారు. మీరు చూసింది ఈ స్థూల నేత్రాలతోనే కావచ్చు కానీ ఈ నేత్రాలలో కూడా బాబా దృష్టి పడగానే ఈ దృష్టి కూడా పరివర్తన అవుతుంది. అందరికీ ఈ పూర్తి సభలో ఎవరు కనిపిస్తున్నారు? అందరూ నంబరువారీ బ్రాహ్మణులు కనిపిస్తున్నారు. కొద్దిగా మధ్యమధ్యలో మిక్స్ అవుతుంది కానీ అందరి బుద్ధిలో బాప్‌దాదాయే ఉన్నారు. మా బాబా వచ్చారు అని అందరూ అనుకుంటారు. అందరి బుద్ధిలో నా బాబా, నా బాబా వచ్చారు అని ఉంది. నా బాబా వచ్చారు అన్న సంతోషపు దృశ్యమే అందరి నయనాలలో ఇమిడి ఉంది. అందరి నయనాలలో ఎవరు ఉన్నారు? నా బాబా. నయనాలలో కూడా బాబా కనిపిస్తున్నారు, బుద్ధిలో కూడా బాబా కనిపిస్తున్నారు అందుకే మీ అందరి నయనాలలో ప్రియమైన బాబా, మధురమైన బాబా, నా బాబా ఇమిడి ఉన్నారు. బాబా కూడా పిల్లలను నా పిల్లలు అన్న రూపంలోనే చూస్తున్నారు. పిల్లలు కూడా నా బాబా అన్న రూపంలో చూస్తున్నారు. అందరి హృదయాలలో ఏమి కనిపిస్తుంది? నా బాబా వచ్చేసారు. నా బాబా, నా అని అనడంలో ఎంత సంతోషం ఉంటుంది! నా బాబా, వీరు లండన్‌వారు, వీరు ఇండియావారు అని ఎంత చెప్పినా కానీ ముందుగా ఏమి వస్తుంది? నా బాబా వచ్చేసారు. తండ్రి మరియు పిల్లల మిలనము జరుగుతుంది. ఈ మిలనము కూడా విచిత్రమైన మిలనము. స్థూలపరంగా చూస్తే ఒకరి వయసు ఒకటైతే మరొకరిది మరో వయస్సు. కానీ వీరు ఎవరు అని షార్ట్‌లో చెప్పాలంటే తండ్రి మరియు పిల్లలు అని అంటాము. 100 సంవత్సరాల వయసు వారు కావచ్చు, 150 సంవత్సరాలవారు కావచ్చు, అయినా ఏమంటాము? అందరూ బాబా పిల్లలు కూర్చున్నారు అని అంటాము. ఇక్కడకు వచ్చి కూర్చున్నప్పుడు ఏమని పరిచయం ఇస్తారు? ఏ రూపంలో వచ్చినాకానీ ఇక్కడకు రాగానే ఏ రూపంలో కూర్చుంటారు? విద్యార్థి రూపంలో. తండ్రి ఎదుట విద్యార్థి రూపంలో కూర్చున్నారు. బాబా పిల్లలు పూర్తి ప్రపంచంలోని నలువైపుల నుండి వచ్చి ఉన్నారు. ఒకరు ఒక దేశంనుండి, ఇంకొకరు ఇంకో దేశంనుండి వచ్చి ఉండవచ్చు, కానీ ఇక్కడ కూర్చున్నప్పుడు ఏమని భావిస్తారు? మేము గాడ్లీ(భగవంతుని) విద్యార్థులం మరియు టీచర్ ఎవరు? స్వయంగా భగవంతుడు మన కోసం విశేషంగా కలవడానికి వచ్చారు. భగవంతుడు మనల్ని కలుసుకోవడానికి వచ్చారా లేక మనం భగవంతుడ్ని కలవడానికి వచ్చామా? గుర్తించినప్పుడు, ఇక్కడకు వచ్చిన వారందరూ ఏమని అంటారు? బాబా దగ్గరకు వెళ్తున్నాము, బాబా దగ్గరకు వెళ్తున్నాము. ప్రతి ఒక్కరి ముఖాలలో కలుసుకునే భావన ఎంతగా కనిపిస్తుంది! అందరి ముఖాలలో తండ్రి మరియు పిల్లల భావన నిండి ఉంది. అందరి ముఖాలలో ఎంత ప్రేమ ఉంది, వాహ్ బాబా వాహ్! అందరి హృదయాలు ఈ పాటనే పాడుతున్నాయి. ఎంత ప్రేమ, తండ్రి మరియు పిల్లల రూపంలో ఈ మిలనము, ఈనాటి సభలో చూస్తే తండ్రి మరియు పిల్లల సంబంధం తప్ప మరే ఇతర సంబంధం కనిపించడం లేదు. వృద్ధులు కావచ్చు లేక మరే ఇతర సంబంధమైనా కావచ్చు కానీ అందరూ విద్యార్థి రూపంలో ఉన్నారు. అందరి బుద్ధిలో విద్యార్థినన్న భావన ఇమిడి ఉంది. అందరి బుద్ధిలో లక్ష్యం ఇదే ఉంది. అనేక దేశాలు, అనేక ఆత్మలు, కానీ ఈ బ్రాహ్మణ జీవితంలో అందరూ విద్యార్థి రూపంలో ఉన్నారు. వృద్ధులు కావచ్చు, పిల్లలు కావచ్చు, వారైతే ఎలాగూ పిల్లలే కానీ అందరూ చదువుకునే విద్యార్థులు ఉన్నారు.

ఈరోజు బాబా ఇది చెప్పారు, ఈ రోజు బాబా ఇది చెప్పారు, ఈరోజు బాబా అశరీరిగా అయ్యే విషయం వినిపించారు, బాబా ఎంత మంచి మాటలు వినిపిస్తున్నారు. అందరి మనసులలో ఇప్పుడు తమను తాము ఏ రూపంలో, ఏ విధంగా చూసుకుంటున్నారు? విద్యార్థి. వృద్ధులు కావచ్చు, పిల్లలు కావచ్చు, చేసే పని చదువుకోవడం, ఈ చదువులో ఎంత శక్తి నిండి ఉంది. ఎంత సాధారణంగా ఉన్నారు కానీ ఈ చదువు ద్వారా ఎలా అవుతున్నారు? ఈ రోజు ఏమి చదువుకోవడానికి వచ్చారు అని ఎవరిని అడిగినా ఏమని చెప్తారు? మేము మనుష్యుల నుండి దేవతలుగా అవుతున్నాము అని అందరూ అంటారు. ఎంతో ప్రేమగా చదువును చదువుకుంటున్నారు. అందరూ ఎంతో అభిరుచితో చదువుతున్నారు, కానీ మధ్యలో మరింకేదైనా విషయం వస్తే జరుగుతున్న ముఖ్య విషయమైతే మిస్ అయిపోతుంది కదా. కానీ మెజారిటీ అందరిలో మిక్స్ అవ్వడాన్ని చూడటం జరిగింది కానీ అందరూ విద్యార్థి రూపంలో చదువుకోవడానికి వచ్చారు. అందరూ చదువుకునే రూపంలో ఉంటే, వీరు చదువులో బిజీగా ఉన్నారు అని వారి ముఖం ద్వారానే తెలిసిపోతుంది. వీరికి చదివించేది ఎవరు? ఈ విషయం గుర్తున్నట్లయితే నావ తీరానికి చేరిపోతుంది. చదివించేది పరమాత్మ. పరమాత్మ చదివిస్తారు కూడా అని ఎప్పుడైనా విన్నారా కానీ ఈ చదువులో మెజారిటీ అందరూ పాస్ అయిపోతారు, ఎందుకని? ఇక్కడి టీచరు, ఎటువంటి విధితో చదివిస్తారంటే వినగానే అది ముద్ర పడిపోతూ ఉంటుంది. మర్చిపోరు. అందరూ ఎంతో సంతోషంగా చదువుకుంటున్నారు. ఇప్పుడు కూడా చూస్తున్నాము కదా, చాలాకొద్ది మంది ఏదో ఒక పరిస్థితి అనుసారంగా, వచ్చింది చదువుకోవడానికే అయినా కానీ చదువు కాకుండా మరో సబ్జెక్టులో ఎక్కువ అటెన్షన్ పెడ్తున్నారు. ఇప్పుడు కూడా అదే గుర్తు చేసుకుంటున్నారు. చదువుపై ప్రేమ ఉంది, చివరి సమయం వరకు చదువుపై అటెన్షన్ ఉంటుంది. అటువంటి విద్యార్థులు ఈ హాలులో మూడొంతుల పైనే ఉన్నారు.

ఈ క్లాసులో కూర్చున్న విద్యార్థుల విశేషత మరియు అద్భుతం ఏమిటంటే చదువుపై అటెన్షన్ పెట్టేవారు అని బాప్‌దాదా చూస్తున్నారు. మరి మీరు ఎవరు? ఇదైతే ప్రతి ఒక్కరికీ తెలుసు. కానీ చూస్తే, ఇప్పుడు ఏ పిల్లలైతే హాజరు అయి ఉన్నారో, వారిలో మెజారిటీమందిలో చదువుపై అసక్తి ఉన్నవారే. ఇది చూసి బాప్‌దాదాకు కూడా చాలా సంతోషంగా ఉంది. చదువుపై అటెన్షన్ బాగుంది. ఈ రిజల్టు బాగుంది. ఇప్పుడు దీనిని ముందుకు తీసుకువెళ్ళాలి. చదువుపై ఆసక్తి పెంచుకోవాలి. చదువుపై అటెన్షన్‌ను ఇచ్చేవారు చాలామందే ఉన్నారు. మరి ఈనాటి రిజల్టులో చదివేవారు చాలామంది ఉన్నారు మరియు తమ చదువును ఆసక్తితో చదువుతున్నారు. సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. చదువును చదివేవారూ ఆసక్తితో చదివేవారైతే చదివించేవారు కూడా చదివించడంలో ఆసక్తి ఉన్నవారు. విద్యార్థులు ఏదో ఒక కారణం చేత ఫెయిల్ అవ్వకూడదు, తక్కువ మార్కులు తీసుకోకూడదు అని వారు భావిస్తారు. ఇక్కడైతే అందరూ తమ చదువు యొక్క ఫలాన్ని తీసేసుకున్నారు. అందరూ చదువు యొక్క ఫలితాన్ని పొందేవారే కనుకనే ఇప్పటివరకు కూర్చున్నారు లేకపోతే ఈ సమయానికి సగం క్లాసు వెళ్ళిపోయి ఉండేది. అభిరుచి ఉంటుంది, చదువుపై అభిరుచి ఉంటే చదువును వదిలిపెట్టడం మంచిగా అనిపించదు. కానీ రిజల్టులో ఈ క్లాసు, రిజల్టు అనుసారంగా చదువుపై అభిరుచి ఉంది. చప్పట్లు కొట్టండి. చదువుపై అటెన్షన్ ఉంది ఇందుకు అభినందనలు మీరు ఉన్నారే విద్యార్థులు. విద్యార్థులై ఉండి చదువుపై అభిరుచి లేకపోతే ఇది శోభించదు, అందుకే విద్యార్థులందరూ చదువుపై అభిరుచి ఉన్నవారే అని చెప్పడం జరిగింది. కనుక, ఎంతమంది ఉన్నారో దాని అనుసారంగా రిజల్టు బాగుంది, అందుకే ఈ క్లాసు పాస్ అని చెప్పవచ్చు. అందరి ముఖాలు చూడండి, అందరూ చిరునవ్వు చిందిస్తున్నారు. ఎప్పుడు ఏది చేసినా కానీ దానికి సమయాన్ని కేటాయిస్తారు కదా, గంట కావచ్చు, అరగంట కావచ్చు, సమయాన్ని కేటాయిస్తారు కదా. అంటే సమయానికి విలువ ఉన్నట్లే కదా. అందుకే తమ నేచర్‌ను ఇలా చేసుకోండి – ఏ పని చేసినా కానీ దానిని పూర్తిగా చేసేవరకు విడిచిపెట్టకూడదు. మరి ఈనాటి ఈ క్లాసు మంచి రిజల్టును ఇచ్చేది. టీచరుకు కూడా ఎటువంటి విద్యార్థులు నచ్చుతారు? మీలాంటివారు. ఈరోజే మేము రెగ్యులర్ అయ్యాము అని మీరు అనవచ్చు కానీ అయ్యారు కదా. ఒక్క రోజు వచ్చినా కానీ రెగ్యులర్ లిస్టులో అయితే వచ్చారు కదా. అయితే ఒక్కరోజైనా ఫర్వాలేదులే అని నేర్చుకోవద్దు. అది చూస్తే అందరూ సంతోషిస్తారు. మేము కూడా పాస్‌లోకి వచ్చేసాము అని ఎక్కువమంది రిజల్టును చూసి సంతోషిస్తారు. దీనితో అందరికీ అర్థమయ్యే ఉంటుంది. అటెన్షన్ ఇవ్వడం మా కర్తవ్యం ఎందుకంటే చూడండి, టీచరు కూడా శ్రమ పడ్డారు కదా, టీచర్లు మరియు విద్యార్థులు ఎక్కువ మార్కులతో పాస్ అయినందుకు అభినందనలు, అభినందనలు. ఇప్పుడిక ఏ పరీక్ష వచ్చినా కానీ అందులో ఫెయిల్ అవ్వకండి. ఇప్పుడు మీకు నేర్పించిన పాఠము ఏమిటంటే, ఈరోజు మీరంతా పాస్ అయ్యారు అంటే మీ ముఖాలు ఎలా ఉన్నాయి, అదే ఫెయిల్ అయ్యారు అని అంటే తల దించుకున్న పరిస్థితి ఉండేది. ఎంత వద్దనుకున్నా తల దించుకుంటారు. కనుక, పరీక్ష వ్రాసే ప్రతిసారీ ఈరోజును గుర్తు పెట్టుకోండి – పాస్ అవ్వవలసిందే. టోటల్ రిజల్టును కూడా చూడటం జరిగింది. ఆ లెక్క ప్రకారం కూడా మంచి రిజల్టు ఉంది. ఎప్పుడైనా పరీక్ష వ్రాసే ముందు, నేను ఫెయిల్ అవ్వకూడదు అని జాగ్రత్త వహించండి. ఫెయిల్ అవ్వడము అంటే ఫీల్ అయ్యేవారు. సంవత్సరమంతా నేను ఫెయిల్ అయ్యాను, నేను ఫెయిల్ అయ్యాను అని గుర్తుంటుంది కనుక నియమానుసారంగా మార్పు జరుగుతుంది కానీ ఏది జరిగితే అదే మంచిది, ఒకసారి ఫెయిల్, ఒకసారి పాస్ అవుతూనే ఉంటాము కదా, ఎప్పటికీ పాస్ అవ్వలేము కదా అని అనుకోకండి. ఇందులో కూడా ఎవరైతే పాస్ అయ్యారో, ఇందులో వారు ఎంతమంది, వచ్చినవారు ఎంతమంది? పాస్ అయినవారు చేతులెత్తండి. చేతులెత్తినవారు తక్కువగా ఉన్నారు. సభ లెక్క ప్రకారం తక్కువగా ఉన్నారు. ఎప్పుడైనా చదువును చదువుతున్నప్పుడు, అందులో నేను పాస్ అయ్యి చూపించాల్సిందే అన్న లక్ష్యం ఉండాలి. ఇప్పటివరకు మీరు చదువుకున్న చదువు, మొదటి నుండి ఇప్పటివరకు ఎన్ని హోదాలు ఉన్నాయో అందులో 8వది జరుగుతుంది. మరి మీరు ఎంతమంది పాస్ అయ్యారు? ఎంతమంది పాస్ కావాలి? సరే, ఫుల్ పాస్ కాకపోయినా, ఒకట్రెండు మార్కులు తగ్గినా ఫర్వాలేదు కానీ ఎక్కువ మార్కుల తేడాతో ఫెయిల్ అయితే మంచిది కాదు, కనుక ఇప్పుడు లక్ష్యం ఏమి పెట్టుకుంటారు? ఫెయిల్ అయినా ఏమీ తేడా లేదు అంటారా? ఒకట్రెండు మార్కులతో పాస్ అవ్వడం రైటు, ఇలా ఉన్నా ఫర్వాలేదు... అని మీలో కూడా కొంతమంది అనుకుంటూ ఉంటారు. ఒక్క క్లాసు కూడా మిస్ కాకూడదు అని లక్ష్యం పెట్టుకోండి ఎందుకంటే నేను పాస్ కావాలి అన్న లక్ష్యమే విద్యార్థి లక్ష్యంగా ఉంటుంది. ప్రయత్నిస్తాను కాదు, అవ్వాలి.

ఈరోజు అందరూ శ్రమ పడ్డారు. ఎంత శాతంమంది చేతులెత్తారు? చేతులైతే ఎత్తారు కానీ ఏ నంబరు వరకు పాస్ అయ్యారు? అది కూడా చూడాలి కదా. పాస్ అయితే అయ్యారు, పాస్ కానిదానితో సమానము, ఒకట్రెండు నంబర్లతో లేక జస్ట్ పాస్ అయితే మంచిదా? ఏ విషయంలోనైనా పాస్ అంటే పాస్ అవ్వాల్సిందే అన్న విషయం మనసులో పెట్టుకోండి. ఫెయిల్ నంబరు రావడం మంచిది కాదు. తప్పకుండా మీరు బిజీగా ఉండే ఏదో ఒక సంస్కారం ఉండి ఉండాలి. అయినప్పటికీ ఎంతమంది ఇక్కడ కూర్చున్నారు, పాస్ అయినవారు చేతులెత్తండి. మంచిది, లేక పాస్‌వారు ముందు ముందే కూర్చున్నారా? మంచిది, పాస్‌లో చేతులెత్తినప్పుడు నషా చాలా పెరుగుతుంది.

**సేవ టర్న్ మహారాష్ట్ర జోన్‌వారిది, మహారాష్ట్ర, ఆంధ్ర, ముంబయి నుండి 15 వేలమంది వచ్చారు, అందరూ కలిపి 22వేల మంది ఉన్నారు**

మహారాష్ట్రకైతే బాప్‌దాదా కూడా అభినందనలు తెలుపుతారు ఎందుకని? పరీక్ష ఇక్కడ ఇచ్చారు, ఇక్కడి పాస్ వారు కూడా ఎక్కువగా ఉన్నారు. ఎవరైతే పాస్ అయ్యారో వారికి అభినందనలు. కృషి చేసారా లేక అదృష్టం బాగుండి పాస్ అయ్యారా? కృషి చేసారా? కృషి చేసాము అన్నవారు చేతులెత్తండి. కృషి చేసినవారు తక్కువగా ఉన్నారు. అయినప్పటికీ ఇంతమంది ఉన్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. సగంపైగా ఉన్నారు. మంచిది.

**డబుల్ విదేశీయులు 50 దేశాల నుండి 550 మంది సోదరీసోదరులు వచ్చారు:–** మంచిది, ఇంతమందైనా వెలువడ్డారు. పురుషార్థమైతే చేసారు, మంచిది. అచ్ఛా, పాస్ అయిన వీరికి చప్పట్లు కొట్టండి. ఎందుకంటే రిజల్టు లభించాక ఈ విద్యార్థి ఎటువంటివారు అన్న ప్రభావం ఉంటుంది. చదువుపై అభిరుచి ఉందా లేక ఇతర దేనిపైనైనా కూడా అభిరుచి ఉందా? అయినా మంచిది (రతన్‌దాదా, రత్నా అక్కయ్యతో – లండన్) ఒక్క ఇంట్లో ఇద్దరూ పాస్ అయ్యారా! ఇద్దరూ పాస్ అయ్యారు, ఇది చాలా మంచిది. అచ్ఛా, మీ అందరి తరఫున బాబాయే వీరికి అభినందనలు తెలుపుతున్నారు. ఇంతమందైతే చెప్పలేరు, అందుకే సభలోనే చెప్తున్నాము. రిజల్టు లభించడం ద్వారా ఉత్సాహం లభిస్తుంది. ఇంత రిజల్టు తక్కువెందుకు ఉంది? నేను కూడా చదువుకుని ఉంటే నంబరు తీసుకోవడంలో ఇంకొంచెం ముందుకు వెళ్ళి ఉండేవాడిని అని ప్రతి ఒక్కరూ భావిస్తారు. ఇంకా చేసి ఉండవచ్చు, కానీ నిర్లక్ష్యంతో ఉన్నాను అని అనుకుంటారు. అవుతుందిలే, అవుతుందిలే అని కాదు. అవ్వాల్సిందే.

(మూడు స్థానాలలో పూలతో అలంకారాన్ని కలకత్తావారు చేసారు) మంచిది, కలకత్తావారు చాలామంది వచ్చారు. మేము కూడా ఈ లైన్‌లోనే ఇలా కూర్చోవాలని నేర్చుకోండి. ఇలాగే నేర్చుకుంటూ ఉంటారు. ఎవరైతే చేతులెత్తారో వారి తరఫున వీరికి 100 రెట్లు ఎక్కువ అభినందనలు. మంచిది. అందరూ ఉల్లాస ఉత్సాహాలలో ఉన్నారు అప్పుడు రెండోసారి ఇంకా మంచి నంబరుతో పాస్ అవుతారు. ఒకసారి చేసారు కదా, ఇప్పుడు చెయ్యగలరు అని మీకు ఉల్లాసం వచ్చింది కనుక రెండోసారి కూడా గెలుస్తారు. కనుక ప్రయత్నం చేసి ముందు నంబరు తీసుకోండి.

**మొదటిసారి వచ్చినవారు చాలామంది ఉన్నారు:–** సగం క్లాసు ఉంది. ఇంత పెద్ద సభలో ఇంత మందే చేతులెత్తారు. ఒకవేళ ఇంకొంచెం ఎక్కువ ఉంటే ఇంకెంత బాగుండేది. చాలా మంచి ఉల్లాస–ఉత్సాహాలు ఉండాలని మేము చెప్తాము. ఈ నంబరు తీసుకోవడమేమీ ఆచారంతోకూడిన విషయం కాదు. పేరైతే వచ్చింది కదా. పూర్తి క్లాసు, వారి మిత్రసంబంధీకులు ఎంత సంతోషిస్తారు. వారిని కూడా ఒకవేళ లెక్కిస్తే ఎంతమంది ఉంటారు. వారి తల్లిదండ్రులు, అత్తమామలు ఎంత సంతోషిస్తారు. కానీ మంచిది, మీరైతే నంబరు తీసుకున్నారు. నంబరులోకైతే వచ్చారు కదా. ఇది కూడా మంచిది. అస్సలు నంబరు లేకపోవడం కన్నా ఇది మంచిది కదా.

అచ్ఛా, ఎవరైతే మొదటి నంబరులో వచ్చారో వారందరికీ, ఈ పూర్తి సభకు అభినందనలు.

**దాదీ జానకిగారితో:–** మిమ్మల్ని చూసి అందరికీ ఉల్లాసం వస్తుంది, వీరు చేసినప్పుడు మేము చెయ్యలేమా అని అనుకుంటారు. (మోహిని అక్కయ్య, న్యూయార్క్ స్మృతులను పంపారు, జయంతి అక్కయ్య కూడా చాలా స్మృతులను పంపారు) స్మృతిని పంపారు కానీ రాలేకపోయారా! (అక్కడ కూడా 18 జనవరి అందరూ ఎంతో ప్రేమతో జరుపుకుంటారు)

కలకత్తావారు బాప్‌దాదాకు పూలమాల వేసారు– (మున్నీ అక్కయ్యను చూసి) మీరు కూడా కలకత్తానుండి వెలువడ్డారు కదా.

**మోహిని అక్కయ్య:–** (బాబా, మీ వరదానాలతో మంచిగా ఉన్నాను) ఇక మీదట కూడా మంచిగా ఉంటారు. బాబా అందరికీ వరదానాలను ఇస్తూ సరే సరే అంటూ ఉంటారు. కేవలం గుర్తుంచుకోవాలి.

**(మధు అక్కయ్య గత 20 సంవత్సరాల నుండి మూడు స్థానాలను పూలతో అలంకరిస్తున్నారు):–** వీరు నంబరు వన్‌లోకి రావడానికి కృషి చేసారు. ఈ ప్రయత్నంలో ఇప్పుడు కొద్దిగా నంబరు వచ్చింది, తర్వాత వేరేవారు వచ్చేస్తారు. ఏమీ ఫర్వాలేదు. మేము ఇంకొంచెం వెనుక ఉన్నాము, ముందుకు వెళ్ళాలి అని ఉత్సాహం వస్తుంది.

**నారాయణ్ దాదాతో:–** ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్ళి చూపించండి. ఎలా అయితే ఇప్పుడు దగ్గరకు వచ్చారో అలాగే ఇందులో కూడా ముందు నంబరు తీసుకుని చూపించండి. చెయ్యగలరు. ఇప్పుడు మీరేమీ వృద్ధులు కాదు, యువకులే. వీరు చెయ్యాలనుకుంటే చెయ్యగలరు. తీసుకోగలరు, కేవలం మీలో కొంచెం ఉత్సాహాన్ని నింపుకోవాలి. (అందరి సపోర్ట్ ఉంది) మీ సపోర్ట్ కావాలి, ముందు మీ సపోర్ట్ ఉందా? ముందు మీ సపోర్ట్ అందరికీ కావాలి. అచ్ఛా.

12-02-16 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

## "సైన్సు సాధనాలు మిలనానికి దారిని సహజం చేసేసాయి కానీ, హృదయంతో చేసేదే అన్నిటికన్నా మంచి స్మృతి , హృదయంలో బాబా బాబా గుర్తుండాలి, బాబాయే హృదయంలో ఇమిడి ఉండాలి"

ఓం శాంతి. బాప్‌దాదాకు గారాల పిల్లలైన వారందరినీ చూసి బాప్‌దాదా కూడా చాలా హర్షిస్తున్నారు ఎందుకంటే పిల్లలందరూ బాబాకు ఎంతో ప్రియమైనవారు. ప్రతి ఒక్కరి ముఖం చూసి బాప్‌దాదా తమ మనసులో, పిల్లలు ఒక్కొక్కరి ముఖంలో బాబా మూర్తిని చూసి బాబాకు కూడా ఎంతో సంతోషంగా ఉంది. పిల్లలు ప్రతి ఒక్కరి ముఖంలో బాబాను చూసి బాబా హర్షితమవుతున్నట్లుగా, భారతదేశము మరియు విదేశము రెండు వైపుల ఉన్న పిల్లలను సాకారంలో చూసి బాబా ఎంతో సంతోషిస్తారు! వాహ్ పిల్లలు ప్రతి ఒక్కరూ వాహ్! అందరి నయనాలు అతి అతీతమైనవిగా మరియు ప్రియమైనవిగా కనిపిస్తున్నాయి ఎందుకంటే ప్రతి ఒక్కరి హృదయం వాహ్ బాబా వాహ్ అనే అంటుంది. సాకార రూపంలో బాబా మరియు పిల్లల ఈ మిలనము ఎంత ప్రియంగా అనిపిస్తుంది! ఎంత సమయం తర్వాత సాకారంలో బాప్‌దాదా పిల్లలను చూసి మరియు పిల్లలు కూడా బాబాను చూసి ఎంతగానో హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయాలలో వాహ్ బాబా వాహ్! అన్న పాటే మ్రోగుతుంది, మరియు బాబా హృదయంలో కూడా వాహ్ పిల్లలు వాహ్! అన్న పాటే మ్రోగుతుంది. బాబా హృదయంలో వాహ్ పిల్లలు వాహ్! కొద్ది సమయపు ఈ మిలనము ఎంత ప్రియమైనది. పిల్లలు ప్రతి ఒక్కరి హృదయాలలో బాబా నిండి ఉన్నారు. ప్రేమ స్వరూపులైన పిల్లలందరిలో, ఇద్దరి హృదయాలలో నా బాబా అని ఉంది, అలాగే బాబా హృదయంలో నా పిల్లలు అని ఉంది. ఈ క్షణంలో మెజారిటీ పిల్లలందరూ బాబాను సమ్ముఖంలో చూసి హృదయంలో, మాటలో నా బాబా అన్న పాటను వినిపిస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయాలలో నా బాబా, నంబరువారీగా ఉండచ్చు కానీ హృదయంలో ఇముడ్చుకున్నదేమిటి? నా బాబా. అలాగే బాబా హృదయంలో ఎవరున్నారు? నా పిల్లలు. ఇంత సమ్ముఖంలో మిలనం జరుపుకోవడాన్ని చూసి అందరి హృదయాలు హర్షిస్తున్నాయి. బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరి హృదయపు స్మృతి యొక్క ఫోటోను చూసి హర్షిస్తున్నారు, వాహ్ పిల్లలు వాహ్! ఈ మిలనం, సమ్ముఖ మిలనం, ఎవరి ద్వారానో జరుగుతుండవచ్చు కానీ ఈ మిలనం, ఈ మిలనపు అనుభవం సాధారణమైనది కాదు. బాబా హృదయంలో ఇంతమంది పిల్లలు ఇమిడి ఉన్నారు. పిల్లల హృదయాల నుండి వాహ్ బాబా వాహ్, మరియు బాబా హృదయం నుండి వాహ్ పిల్లలు వాహ్! ప్రతి ఒక్కరి హృదయంలో, పిల్లల హృదయంలో బాబా, బాబా హృదయంలో పిల్లలు. ఈ హృదయపు మిలనము చిత్రం రూపంలో చూస్తే ప్రేమలో లీనమైన చిత్రం కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి హృదయం ఏమని చెప్తుంది? నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా. బాబా కూడా పిల్లలు ప్రతి ఒక్కరి ప్రేమను హృదయంలో ఇముడ్చుకుని ఉన్నారు. ఇటువంటి ప్రభు మిలనము మా భాగ్యంలో ఉంటుందని భక్తిలో అనుకోలేదు కదా, కానీ డ్రామా అనండి లేక అదృష్టం అనండి, పిల్లలు ప్రతి ఒక్కరి భాగ్యాన్ని చూసి బాబాకు ఎంతగానో సంతోషం కలుగుతుంది. వాహ్ పిల్లలు వాహ్! ఎటువంటి మిలనం అంటే సమ్ముఖ మిలనంలా ఉంది. ఇటువంటి మిలనపు అవకాశం డ్రామాలో లభించింది అని అంటాము. చాలా బాగా మనసు ఆనందంలోకి వస్తుంది. రూపం వేరైనా కానీ మిలనమే కదా! ఏమనిపిస్తుంది? బాబా కలుసుకోవడానికి వచ్చారు. పిల్లలు కలవడానికి వచ్చారు. ఇటువంటి భాగ్యము సాకార రూపంలో ఇలా లభించడం, ఇది డ్రామాలో ఫిక్స్ అయి ఉంది. ఇది చూసి ఎంత సంతోషిస్తున్నారు!

ఇప్పుడు బాబాకు పిల్లల పట్ల ఒకే ఒక్క కోరిక ఉంది, ప్రతి ఒక్కరి హృదయం కూడా ఇదే అంటుంది, పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా హృదయంలోనే ఉండాలి, అలా ఉంటూ ఉంటూ ఎంత సంతోషాన్ని అనుభవం చేస్తారంటే, ఎంత చేస్తున్నా కానీ మనసు తృప్తిగా అనిపించదు. ఇటువంటి బాబా, కలియుగంలో ఇటువంటివారు లభించడం ఎంతటి భాగ్యపు విషయం అని హృదయంలో ప్రతి సమయము అనిపిస్తూ ఉంటుంది. సైన్సు వారికి ధన్యవాదాలు తెలపాలి ఎందుకంటే మిలనం కోసం ఎటువంటి దారులు తయారుచేసారంటే సమ్ముఖంలో లేకపోయినా కానీ సమ్ముఖపు అనుభవాన్ని కలిగిస్తున్నారు. కొంతమంది పిల్లల అనుభవాలను విని, చూసి బాబా కూడా హర్షిస్తున్నారు. బాబా పిల్లలను చూసి సంతోషిస్తారు. తండ్రి మరియు పిల్లలు ఇరువురూ సంతోషంగా కలుసుకుంటే ఏమవుతుందో మీరు అనుభవీలే కదా. ఈ సైన్సు వారిని, బాప్‌దాదా, తయారు చెయ్యడానికి నిమిత్తంగా అయినవారిని చూసి మనసులోనే వారి గురించి వాహ్! అన్న పాటను పాడుతున్నారు. తండ్రి మరియు పిల్లల ఈ మిలనము సదా జరుగుతూ ఉంటే ఎంత బాగుంటుంది కానీ డ్రామాలో ఇంతే ఉంది. అయినప్పటికీ సైన్సు మిలనానికి దారులను చాలా సహజం చేసేసింది. ఎదురుగా కనిపిస్తుంది కూడా మరియు వినిపిస్తుంది కూడా. బాప్‌దాదా కూడా పిల్లలను చూసినప్పుడు ఎంత సంతోషిస్తారు! కలియుగంలో

సాధనాలను చాలా బాగా తయారు చేసారు అయినా ఎదురుగా భాసన అయితే ఇస్తారు కదా. ఏది ఏమైనా, సమీపత యొక్క భావన అయితే ఉండదు కదా, అయినా కానీ బాబా ముఖము, నయనాలు, శాంతి, మిలనమునైతే చూస్తారు కదా, ఇది కూడా సంగమపు అద్భుతము. మరి పిల్లలంతా చూసి, మాట్లాడి, కలిసి సంతోషిస్తారు కదా, అందరూ మధువనానికి రావడానికి ప్రయత్నిస్తారు. బాబా కూడా పిల్లలందరినీ చూసి ఎంత సంతోషిస్తుండవచ్చు! పూర్తి డ్రామాలో ఈ మిలనము కూడా విచిత్రమైనది. ఎప్పుడు ఇటువంటి రోజు వచ్చినా పిల్లలంతా ఇక్కడకు చేరుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ కలియుగం కదా, కలియుగంలో అన్ని సుఖాలు పూర్తి అవ్వవు. అవుతాయి కానీ మనిషి కోరుకున్నవన్నీ పూర్తవ్వవు. ఇటువంటి మిలనము కూడా వీలవుతుంది అని బాప్‌దాదా విన్నప్పుడు ఎంత సంతోషమేసి ఉండవచ్చు! పిల్లలకైతే సంతోషం ఉండనే ఉంటుంది, బాబాకు కూడా ఉంటుంది. ప్రతి ఒక్కరి హృదయాలలో బాబా స్మృతి సదా ఉంటుందా లేక కష్టమా? బాబా స్మృతిని మర్చిపోవడం కష్టము అని భావించేవారు చేతులెత్తండి. మర్చిపోవడం కష్టమా? మరి మీరేమి చేస్తారు? మనసులోనే ఇముడ్చేసుకుంటారు! కొంతమంది పిల్లలైతే వారి హృదయంలో ఎంతగా స్మృతి నిండి ఉంటుందంటే ఒంటరిగా, మౌనంగా కూర్చుని ఉంటారు కానీ ఎదురుగా మాట్లాడుతున్నారు అనే అనిపిస్తుంది ఎందుకంటే ఈ మిలనపు రోజు చాలా విలువైనదని అందరికీ తెలుసు. అయినా కానీ సైన్సు వారికైతే థ్యాంక్స్ చెప్పాలి కదా. ఏదో ఒక సాధనము ద్వారా బాబా ఎదురుగా వచ్చారు, మాట వినిపిస్తుంది, ఎంత సంతోషం కలుగుతుంది. ఈ సాధనము ద్వారా వినవచ్చు మరియు కలవవచ్చు కూడా అని బాప్‌దాదా విన్నప్పుడు బాబా నోటి నుండి ఏమి వెలువడుతుంది? వాహ్ సైన్సు పిల్లలు వాహ్! ఎటువంటి సాధనాలు తయారు చేసారంటే బాబాను చూడాలని ఎప్పుడు అనిపించినా, వినాలనిపించినా చూడచ్చు, వినవచ్చు. మన ఎదురుగానే కూర్చున్నట్లుగా ఉంటుంది, ఇటువంటి సాధనాలు కూడా తయారు చేసారు కదా. కానీ మొదటి విషయము, మన హృదయంలోనే ఇమర్జ్ అవ్వాలి, మిలనం జరగగలదు, ఇది కూడా డ్రామాలో ఫిక్స్ అయి ఉంది. కనుక బాబా సైన్సువారిని చాలా-చాలా గుర్తు చేస్తున్నారు. ఇంకా కూడా ఏదైనా తయారుచేసి మరింత సమీపతను తీసుకురండి, దీనితో పిల్లలు కూడా సంతోషడతారు మరియు బాబా కూడా సంతోషిస్తారు. ఇలా చెప్తే పిల్లలు సైన్సు వారివెనక పడి, యోగం చేసి ఆవిష్కరణలు తీసుకువస్తారు. బాప్‌దాదా కూడా పిల్లల హృదయపు స్మృతిని చూసి ఊరికే కూర్చోలేరు. ఏదో ఒక సాధనము వెలువడుతూనే ఉంటుంది దీనితో పేదవారు కూడా చూడవచ్చు, షాహుకారులు కూడా చూడవచ్చు. అన్నిటికన్నా సహజ మిలనము - హృదయపు మిలనము.

ఈ రోజు ఉదయంనుండి లేచి ఉన్నారు, బాబాను కలుసునేవరకు మీ దర్పణంలో ఏమేమి వచ్చాయి? ఇప్పుడు వెళ్ళాలి, బాబా వచ్చి ఉంటారు, బాబా మురళి నడిపిస్తారు అని పదే పదే అనుకున్నారు కదా. సైన్సు వారికి కూడా అభినందనలు. ఎటువంటి ఆవిష్కరణ వచ్చినా కానీ పిల్లలు ఇక్కడికి చేరుకున్నారు తద్వారా మీరు బాబా ఎదురుగా ఉన్నారు, బాబా మీ ఎదురుగా వచ్చేసారు. అయినా కానీ ఇంతైతే జరిగింది కదా. చిన్నని మిలనమే కానీ, మిలనమే కదా. బాబా కూడా గుర్తు చేస్తారు, పిల్లలు కూడా గుర్తు చేస్తారు కానీ స్మృతికి స్పందన లభిస్తే అందుకు ఎంతో సంతోషంగా ఉంటుంది. స్మృతి అయితే అందరూ చేస్తారు, ఎవ్వరైనా కానీ, ఏమీ తెలియనివారైనా కానీ, చిన్నపిల్లవాడు కూడా ఈనాటి ఫోటో ఇవ్వండి బాబా ఎలా మురళి చెప్తారో చూస్తాము అని అంటారు కదా. ఇదే హృదయపు ఆకర్షణ. కేవలం బాబా అన్న మాట. మాట్లాడుతున్నా, వింటున్నా, చూస్తున్నా బాబా బాబా బాబా. బాబా పిల్లలలో, పిల్లలు బాబాలో ఇమిడిపోతారు. పిల్లలు ప్రయత్నం చేసి ఎక్కడెక్కడి నుండి, ఎలా-ఎలా చేరుకుంటారో చూడండి. తండ్రి మరియు పిల్లల ఈ మిలనము లేక ఆత్మ పరమాత్మల మిలనము ఎంతటి అమూల్యమైనది! ఈ అమూల్యమైన మిలనపు సమయాన్ని సంగమయుగము అని అంటారు. ఈ యుగం గురించి మహిమ చేస్తుంటే కళ్ళు ఎంత చెమ్మగిల్లుతాయి. మరి బాబా పరీక్ష పెడ్తారు. రోజంతా ఎంత సమయం బాబాను గుర్తు చేసారు అని అకస్మాత్తుగా పరీక్ష పెడ్తాము. ఎందుకంటే బాబా చాలా ప్రియమైనవారు అని అందరూ అంటారు. ఇది చేస్తాము, ఇది చేద్దాము అంటున్నారు, ఇది బాగానే ఉంది. హృదయంలో ప్రేమ అయితే అందరికీ ఉంది కానీ ఎంత సమయాన్ని కేటాయించి స్మృతిలో కూర్చుంటున్నారు, ఎలా కూర్చుంటున్నారు, ఈ చరిత్ర అయితే ప్రతి ఒక్కరికీ తమది తమకు తెలుసు మరియు బాబాకు తెలుసు. పిల్లలంతా బాగున్నారా? ఆరోగ్యం వగైరాలు అన్నీ బాగుంటే చేతులెత్తండి. అందరి చేతులను చూస్తే కూడా ఎంత మంచిగా అనిపిస్తుంది. హాల్ నిండిపోతే ఆ దృశ్యం ఎంతో బాగుంటుంది. ముందుగా, అన్నిటికన్నా మంచిది హృదయపు స్మృతి. హృదయంలో బాబా బాబాయే గుర్తుండాలి. నడుస్తూ తిరుగుతూ ఏమి చేస్తున్నా కానీ బాబాయే మనసులో ఉండాలి. అందుకే బాబా కూడా మనసు ఉండబట్టలేరు, పిల్లల మనసు కూడా ఉండబట్టలేదు, అందుకే డ్రామాలో మిలనపు సాధనం కూడా చాలా బాగుంది. సైన్సు ఈ సమయంలో మిలనానికి దారిని చాలా బాగా చేసింది. చిన్న క్యాసెట్టు పెడితే చాలు ఎప్పుడు కావాలంటే

అప్పుడు మాటలు వినవచ్చు. సైన్సు కూడా అద్భుతం చేసిందని బాబా అంటున్నారు – వినడంలోనూ మరియు చూడటంలోనూ. కానీ బాబా ఎప్పుడూ చెప్తూ ఉంటారు, ఇవన్నీ అల్పకాలికమైన సాధనాలు, మీతో సదా ఉండేది మీ హృదయము. హృదయంతో బాబాను గుర్తు చెయ్యండి మరియు ఇమర్జ్ రూపంలో ఉండాలి, ఈ అభ్యాసం తప్పనిసరి. అచ్ఛా. ఇప్పుడు ఈరోజు ఎటువైపు వారు వచ్చారు?

**సేవ టర్న్ ఈస్టర్న్ జోన్‌ది. అస్సాం, బంగాల్, బీహార్, ఒరిస్సా, నేపాల్ మరియు తమిళనాడు జోన్ నుండి 18,000 మంది వచ్చారు. మొత్తం 23 వేలమంది వచ్చారు:–** మంచిది. సైన్సు వారు కూడా తమ మీద ఉన్న ఫిర్యాదులను తొలగించుకుంటున్నారు. ఇవ్వగలిగినవారు ఇస్తున్నారు. కానీ అన్నిటికన్నా సహజంగా స్మృతి చేసే విధానము – ఎటువంటి సాధనాలు లేకుండానే స్మృతి మనసులోకి వచ్చేయాలి, స్మృతిని తొలగించాలనుకున్నా కానీ తొలగించలేనంతగా ఉండాలి. సాధనాలు ఇన్ని ఉన్నాయంటే ఇది సైన్సు చేసిన అద్భుతం. సమయానికి సైన్సు సాధనాలు వచ్చిన కారణంగా పిల్లలు ఎక్కడున్నా, విదేశాలలో ఉన్నా లేక ఇక్కడున్నా, అందరూ సాధనాలతో మిలనాన్ని జరుపుకోవచ్చు. కనుక సంగమంలో కేవలం బాబా తోడు మాత్రమే కాదు, ఇటువంటి సాధనాల సహాయం కూడా లభిస్తుంది. మిలనం కోసం ఎన్ని సైన్సు సాధనాలు ఉన్నాయి. సంగమంలో తండ్రి మరియు పిల్లల మిలనానికి అవసరమయ్యే సాధనాలు కూడా తక్కువైనవేమీ కాదు కనుక మన మిలనానికి సైన్సు కూడా నిమిత్తమైంది అని సైన్సును చెప్పవచ్చు. అందుకు డబ్బులు ఖర్చవ్వచ్చు కానీ దూరంగా కూర్చుని కూడా మిలనం జరుగుతుంది కదా, ఏది చేసైనా డబ్బులను ఇందుకు ప్రయోగం చేస్తారు.

**డబుల్ విదేశీయులు 60 దేశాల నుండి 700 మంది సోదరీసోదరులు వచ్చారు:–** ఇక్కడివారు, అక్కడివారు అంతా బాగున్నారు. చేరుకున్నారు, మంచిది. పిల్లలు ఎలాగైనా డబ్బును ప్రయోగం చేసి మిలనానికి వస్తారు. ఇదైతే వారి అద్భుతం చాలా బాగుంటుంది. డబ్బును ఎలా ప్రయోగం చేస్తారో బాబా వింటూ ఉంటారు. రెండవ విషయం, మనసులో ఎంత తపన ఉంది. తపనతో పాటు సాధనాలను ఎలా ప్రయోగం చేస్తారు, అద్భుతమంటే వారిది ఎందుకంటే ముందు టికెట్ కావాలి కదా. కానీ బాబా చూసారు, పిల్లల హృదయంలో బాబా, బాబా హృదయంలో పిల్లలు. ఎప్పుడు మిలనపు రోజు వస్తుందా అని రోజులు లెక్క పెట్టుకుంటూ ఉంటారు. పిల్లలకు బాబాపై మరియు బాబాకు కూడా పిల్లలపై ఎంతగానో హృదయపు ప్రేమ ఉంది. ఎప్పుడు మొదలవుతుందా అని ఆ రోజులను గుర్తు చేసుకుంటూ ఉంటారు. మరి అందరూ బాగున్నారా? అందరి ఆరోగ్యం బాగుందా? బాబాకు కూడా పిల్లలను చూసి చాలా సంతోషంగా ఉంటుంది, ఎంతగా పిల్లలు ఎక్కువ ఉంటారో అంతగా బాబాకు సంతోషంగా ఉంటుంది. అందరికీ మనస్ఫూర్తిగా చాలా–చాలా ప్రియస్మృతులైతే ఉండనే ఉన్నాయి ఎందుకంటే మనసులో ఇమిడి ఉన్నది ఎవరు? ముఖ్యంగా ఇక్కడ మురళి ప్రారంభమైనప్పుడు, అందరూ తమ ఇళ్ళల్లో కూడా మురళి సమయానికి, సీజన్ ప్రారంభమయింది అని ఏదైనా చేసి అటెన్షన్ పెట్టి సమయాన్ని కేటాయిస్తారు. పిల్లలకు మురళిపై ఎంత మనసు ఉంది అని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. మురళి ఖజానా కదా. కనుక ఎటువంటి పరిస్థితి ఉన్నాకానీ మురళిని వినడానికైతే చేరుకుంటారు. ఇక్కడ కూడా ఎవరైతే మనస్ఫూర్తిగా చేరుకున్నారో వారందరికీ సమ్ముఖ మిలనమైతే జరిగింది కానీ ఇప్పుడు ఈ మిలనాన్ని పెంచుతూ ఉండండి. ఎంత వీలైతే అంత పెంచండి. ఈ పురుషార్థం చేస్తూ ముందుకు వెళ్తూ ఉండండి. ఈ హాల్ కూడా నిండిపోయింది. బాబా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ఎవరెవరైతే వచ్చారో అందరికీ బాబా మనస్ఫూర్తిగా ప్రియస్మృతులకు రిటర్న్ ప్రియస్మృతులను ఇస్తున్నారు.

**దాదీ జానకిగారితో:–** కృషి బాగా చేసారు. ప్రకృతితో కూడా కృషి బాగా చేసారు. అందరూ మిమ్మల్ని చూసి ఎంతగానో సంతోషిస్తారు. విదేశాలు తిరిగి వచ్చినప్పటికీ ఆరోగ్యం బాగుండటం మంచి విషయం. వయస్సు ప్రకారం చూసుకున్నా కూడా మంచి విషయమే. (బాహ్‌రైన్ యొక్క ఇబ్రహీం సోదరుని స్మృతిని బాప్‌దాదాకు అందించారు) మంచిది. ఒకరికొకరు సహయోగిగా అవ్వడం మంచిదే. అంటే పూర్తిగా ఇప్పుడు ఏదైతే సేవ జరుగుతుందో, ఇప్పుడు సరైన అటెన్షన్ ఉంది. విదేశాల ప్రభావం దేశంపై పడుతుంది, దేశం ప్రభావం విదేశంలో ఉంది. ఒకరికొకరు సహయోగులు కూడా.

**మోహిని అక్కయ్య:–** ఆరోగ్యం కొంచెం ఢీలాగా ఉంది. విశ్రాంతి తీసుకుంటున్నారు. (మీ ఒడిలో ఉన్నాను) అక్కడైతే విశ్రాంతే ఉంది కదా. వీరు సదా బాగా అవుతూ బాగున్నారు. మంచిది.

**ఈషూ దాదీతో:–** (ఆరోగ్యం బాగాలేదు) గాభరా పడవద్దు, గాభరా పడితే ఇంకా పెరుగుతుంది. దేని గురించి ఆలోచిస్తారో అది పెరుగుతుంది. అందుకే చికిత్స జరిగిపోయిందనే భావించండి. బాబాను గుర్తు చేసి ఆనారోగ్యపు బిళ్ళను ఒకసారి తీసుకోండి, అంతే. తీసుకోవాల్సిన మందును ఎప్పుడు తీసుకోవాలో అప్పుడు తీసుకోండి, కానీ ఈ మందు నాకు

ఉపయోగపడుతుంది అనుకుంటూ తీసుకోండి. నెమ్మది నెమ్మదిగా పని చేసినా కానీ మీకు తేడా కనిపిస్తుంది, అంతే. అందరికీ మీ ఆరోగ్యం బాగోలేదని తెలిస్తే అందరి ఆలోచన మీ గురించే ఉంటుంది కదా.

**ముగ్గురు అన్నయ్యలతో:-** అందరూ సంతోషంగా ఉన్నారు. అందరూ తింటూ త్రాగుతూ ఉన్నారు కదా. ఇదైతే తింటూ ఉండాలి. తినండి, త్రాగండి, టోలీ తినకూడదు అనేమీ లేదు. ఆరోగ్యం బాగాలేదనుకోండి, భోగ్ అయితే అందరికీ ఆటోమేటిక్‌గా లభిస్తుంది కదా. భోగ్ అయితే అందరికీ అనారోగ్య సమయంలో కూడా లభిస్తుంది. అలా అని మరీ నిశ్చింతగా అయిపోకండి. జాగ్రత్తపడటం మంచిది కానీ మరీ ఎక్కువ కాదు. మధ్యమార్గంలో, ఎలా ఉండాలో అలా ఉండండి. ఎందుకంటే ఇక్కడైతే చాలా మంది ఉన్నారు కదా. ఒకరిని చూసి మరొకరికి అనిపిస్తుంది. (ఇప్పుడు ఇంకా సంఖ్య పెరుగుతుంది) సాధనాలు తీసుకోండి, వస్తే ఇక్కడే వృద్ధి జరుగుతుంది. ఎక్కడికి వస్తారు? ఇక్కడికే వస్తారు కదా. (ఉండటానికైతే సాధనాలు పెంచాల్సి ఉంటుంది) ఇప్పుడు జరుగుతుంది కదా. (చాలామంది పిల్లలు బయట కూర్చుని ఉన్నారు) దానివల్ల నష్టమేమీ లేదు కదా.

(రమేష్ అన్నయ్య అన్నారు, మీరు వచ్చే టర్న్‌లు ఇంకా పెంచాలి) అదైతే చూద్దాము. ముందు ఇక్కడి సాధనాలను సరి చెయ్యండి. పిల్లలు పెరిగితే సాధనాలు కూడా తప్పకుండా పెరుగుతాయి కదా. భాషణ వినేందుకు వీలుగా ఉండాలి కదా. ఒకవేళ సరైన ఏర్పాట్లు లేకపోతే మురళి ఏమి వింటారు! (వర్షం నుండి రక్షణ కోసం హాల్ పైన మరో కప్పు వేయడం జరిగింది) మంచిది, సాధనాలైతే కావాలి కదా లేకపోతే మురళి సమయంలో వర్షపు నీటిని లెక్కించుకుంటూ ఉంటారు కనుక అన్నిటిలో లిమిట్(పరిమితి) ఉండాలి. సాధనాలు కావాలి కానీ సాధనాలకు వశీభూతమై కాదు. ఇక్కడైతే సాధనాలు లేకుండా నడవడం కష్టం ఎందుకంటే వర్షం అలాగే పడుతుంది. జ్ఞానరీతిలో చూస్తే టూమచ్(అతి) లోకి వెళ్ళవద్దు. సాధనాలను తప్పకుండా ఉపయోగించండి కానీ హద్దు.

**విదేశాల పెద్దక్కయ్యలతో:-** మీరు మీ శరీరాల అనుసారంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు కదా. అంతేకానీ శరీరముదేముంది, అనుభవించాల్సింది అనుభవించాల్సిందే కదా అని అనుకోకండి. ముందు నుండే జాగ్రత్తపడండి. అనారోగ్యం వచ్చేందుకు ఇవి లక్షణాలు అని ముందునుండే తెలిసినప్పుడు, దాని మందు తెలిసినప్పుడు ముందునుండే ఏర్పాట్లు చేసుకోండి. ఇప్పుడైతే అందరూ చిన్న-పెద్ద డాక్టర్లయ్యారు. కనుక శరీరాన్ని కూడా సంభాళించుకోండి. (బాబా ద్వారా క్రొత్త వెబ్‌సైట్ యొక్క ఉద్ఘాటనను చేయించారు) ఇక అంతా మంచిగా జరుగుతుంది కదా. మంచిది. (న్యూయార్క్ మోహిని అక్కయ్య అందరి స్మృతిని అందించారు)

స్మృతిని తప్పక ఇవ్వండి. వారు కూడా సంతోషిస్తారు కదా. మంచిది (దాదీ జానకి కోసం) వీరిని కూడా జాగ్రత్తగా చూసుకోండి. (బాబా, మీరు వచ్చే సీజన్‌లో మళ్ళీ రావాలి)

(నీలూ అక్కయ్య ఇలా అన్నారు, బాబా, ముందు రథాన్ని మంచిగా ఉంచండి, తర్వాత వచ్చే ప్రోగ్రామును ఇవ్వండి)

డ్రామాలో ఏది ఉంటే అదే జరుగుతుంది, అందుకని మీరంతా మీ ఆలోచనలను ఇవ్వండి కానీ అలాగే జరగాలని మాత్రం అనకండి. ఇందులో కూడా, ఏ టర్న్‌లో బాబా వస్తారో వారు సంతోషిస్తారు, ఒకవేళ ఏ టర్న్‌లోనైనా బాబా రాకపోతే వారికి సంకల్పాలు నడుస్తాయి, అందుకే అలా అవ్వకూడదని అనుకుంటున్నారు. ఇందులో కేవలం ఒక్క విషయం కాదు, చాలా విషయాలు ఉన్నాయి. బాబా చూసి దాని అనుసారంగా వారే చేస్తారు ఎందుకంటే ఒకరిని తృప్తిపరిస్తే మరొకరు నేను కూడా ఉన్నాను కదా అనుకుంటారు. అలా అయితే అందరూ ప్రత్యేకమైనవారే కదా. ప్రతి టర్న్‌లో 23-24 వేల మంది ఉంటున్నారు. (టి.వి ద్వారా లక్షలమంది చూస్తున్నారు, జోన్ ప్రకారంగా ఇక్కడకు రావడం చాలా బాగుంది). వారు రావచ్చు, ఇందుకు అవకాశం ఉండనే ఉంది కదా. (బాబా, వార్షిక మీటింగ్ కోసం ఏదైనా ప్రేరణ ఇవ్వండి, మిగిలి ఉన్న సేవ ఏదైనా ఉంటే చేస్తాము) మీరు కూడా ఆలోచించండి (ఈ సంవత్సరానికి థీమ్ (అంశం) ఏమి పెట్టమంటారు?) మీరు పరస్పరంలో మీటింగ్ చేసుకోండి, ముందు ఆ మీటింగ్‌లో ఆలోచించండి తర్వాత బాబా పాస్ చేస్తారు.

# " సంగమ యుగ భాగ్యమును ఎవరైతే ప్రాప్తి చేసుకున్నారో వారు మహాన్ యోగులు, ఈ యుగము పరమాత్మ జన్మ, పరమాత్మ మిలనముతో ఉన్న డైమండ్ యుగము ఇందులో అలౌకిక సుఖము, శాంతి, శ్రేష్ఠ జన్మ మరియు భాగ్యశాలి పరివారముల ప్రాప్తి జరుగుతుంది"

ఓం శాంతి. అందరి ముఖాలు ఎంతో చక్కగా చిరునవ్వుతో ఉన్నాయి. అందరూ ఎంతో సంతోషంగా తండ్రి జన్మ ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. అందరి ముఖాలు చాలా స్నేహయుక్తంగా, మధురాతి మధురమైన చిరునవ్వుతో, తండ్రి పుట్టినరోజును చాలా స్నేహముతో జరుపుకుంటున్నారు. పిల్లలు, తండ్రి మరియు తమ దివ్య జన్మ దినాన్ని జరుపుకోవడాన్ని చూసి తండ్రి సంతోషిస్తున్నారు. మీరు మరియు మీ చుట్టు ప్రక్కలవారందరూ తండ్రి యొక్క జన్మ దినాన్ని, విచిత్ర దినాన్ని సంతోషంతో జరుపుకుంటున్నారు మరియు అందరి హృదయాలలో ఈ దివ్య జన్మ, జన్మ దినము యొక్క సంతోషం అందరి ముఖాలలో కనిపిస్తుంది. బాబా కూడా పిల్లల ఈ అలౌకిక జన్మ యొక్క ముఖాన్ని చూసి, హృదయంలో ఎంతగానో జన్మ దినాన్ని గుర్తు తెచ్చుకుని సంతోషిస్తున్నారు - వాహ్ నా పిల్లలందరూ, నా పిల్లలు తమ జన్మ సిద్ధ అధికారాన్ని చూసుకుని హర్షితులవుతున్నారు. అందరికీ ఈ అలౌకిక జన్మ ఎంత ప్రియమైనది, ఈ సంతోషం చాలా ఉంది ఎందుకంటే ఈ అలౌకిక జన్మ ఎంతగానో అందరికీ అతీతమైనది మరియు ప్రియమైనది. అందరూ ఈ ఒక్క జన్మలో తమ అలౌకిక జన్మను తెలుసుకుని, తమ ఈ దివ్య జన్మలను చూసుకుని చాలా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఈ జన్మ స్వయంగా బ్రహ్మా బాబా ద్వారా బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీలుగా ప్రసిద్ధమైనది. వాహ్ నా ఈ అలౌకిక సుఖమయ జన్మ అంటూ ప్రతి ఒక్కరికీ ఈ జన్మ యొక్క సంతోషం ఉంది. ప్రతి ఒక్కరి ముఖంపై ఈ శ్రేష్ఠ జన్మ గురించిన చాలా సంతోషం ముఖంలో కనిపిస్తుంది అందుకే ఈ విధంగా గాయనం ఉంది - బ్రహ్మా బాబా ఇచ్చిన ఈ సంగమయుగ జన్మ, తండ్రి మరియు మీరు, ఇద్దరి జన్మ చిన్ననిది కానీ ప్రాప్తి అన్ని జన్మలకు అతీతమైనది మరియు ప్రియమైనది. పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ దివ్య జన్మ, అలౌకిక జన్మ యొక్క మహిమను మరువలేరు ఎందుకంటే ఇది చిన్నని జన్మ కానీ విశేషత ఏమిటంటే ఈ చిన్నని జన్మలోనే అన్ని జన్మల విషయాలను తెలుసుకుంటారు మరియు ఈ ఒక్క జన్మలోనే మీరు మీ భవిష్యత్తును కూడా తెలుసుకుంటారు అందుకే సంగమ యుగాన్ని డైమండ్(వజ్రం) యుగము అని అంటారు. పరమాత్మ మిలనం, పరమాత్మ జ్ఞానం ఈ చిన్నని యుగంలోనే అనుభవం అవుతాయి. అన్నిటికన్నా చిన్నని యుగం కానీ ప్రాప్తి పూర్తి కల్పంలోకల్లా ఈ సంగమ జన్మలోనే జరుగుతుంది. అలౌకిక సుఖము, అలౌకిక శాంతి మరియు జన్మ కూడా శ్రేష్ఠమైనది, పరివారం కూడా చాలా భాగ్యశాలి, ఇటువంటి జన్మ ఈ సంగమ యుగములోని ఒక్క జన్మలోనే ఉంటుంది. బాప్‌దాదా కూడా సంగమంలోనే పిల్లలతో కలుస్తారు, పరిచయంతో. అలౌకిక తండ్రి అనగా బ్రహ్మాబాబా తండ్రిగా అనుభవం అవుతారు. ఇది చిన్నని యుగమే కానీ అన్ని జన్మలలోకల్లా ఈ సంగమ యుగము చాలా-చాలా భాగ్యశాలి అయినది. చిన్నని యుగమే కానీ ప్రాప్తి చాలా అధికము. ఇంతటి ప్రాప్తి మరే ఇతర యుగాలలో, జన్మలలో జరగదు. అంతే కాకుండా ఈ సంగవ ుయుగము ఎంతటి గొప్పదంటే అన్ని యుగాలలోకల్లా ముఖ్య యుగంగా సంగమ యుగానికే గాయనం ఉంది. సంగమ యుగంలో పూర్తి చక్రాన్ని తెలుసుకునే భాగ్యం ప్రాప్తిస్తుంది. చక్రం యొక్క పూర్తి రహస్యం కూడా ఈ సంగమ యుగంలోనే ప్రాప్తిస్తుంది.

మరి మీరంతా ఇప్పుడు ఏ యుగంలో ఉన్నారు? ఏమంటారు? సంగమ యుగంలో ఉన్నారు కదా! ఎవరైతే తమను తాము సంగమ యుగంలో ఉన్నట్లుగా భావిస్తున్నారో వారు చేతులెత్తండి. వెనక వైపు కనిపించడం లేదు కానీ మీరు వింటున్నారు, దానినిబట్టే తెలుసుకుంటారు. సంగమ యుగం అన్ని యుగాలలోకల్లా శ్రేష్ఠ యుగము, చిన్ననిది కానీ భాగ్యము చాలా పెద్దది. సంగమ యుగ భాగ్యాన్ని ఎవరైతే పొందారో వారు మహాన్ యోగులు అని పిలువబడతారు. ఈ మహాన్ యోగి జీవితము ఎంత గొప్పది! ఈ సంగమ యుగ ప్రాప్తితో, అతి శ్రేష్ఠమైన సత్యయుగ జన్మల గురించి భగవంతుడి ద్వారా మీరు తెలుసుకున్నారు. స్వయంగా భగవంతుడే సంగమ యుగంలో మిమ్మల్ని కలుస్తారు. కల్పమంతటిలోకల్లా అన్నిటికన్నా భాగ్యశాలి యుగం సంగమ యుగమే. ఇటువంటి యుగంలో మీరు భగవంతుని దివ్య జన్మను పొందారు. ఈరోజు కూడా ఏమి జరుపుకోవడానికి వచ్చారు? సంగమ యుగ భాగ్యశాలి సమయాన్ని పొందారు, పొందుతూ ఉన్నారు, పొందుతూ ఉంటారు. సత్యయుగ దేవతలు శ్రేష్ఠమైనవారే కావచ్చు కానీ ఈ సంగమ యుగానిది అంతకన్నా ఎక్కువ బలిహారము. సంగమంలోనే భగవంతుడు తమ ఒరిజినల్(నిజమైన) పిల్లలను కలుస్తారు. బాబా ప్రేమ ప్రత్యక్షంగా

సంగమ జన్మలోనే లభిస్తుంది. అందరి నోటి నుండి, వాహ్ సంగమ యుగ దివ్య జన్మ! అనే వెలువడుతుంది. ఇతర పుట్టిన రోజులను కూడా మీరు జరుపుకుంటూ ఉంటారు, మనసు యొక్క సంతోషాన్ని కూడా అనుభవం చేస్తారు. సంతోషాలు అనేకం ఉంటాయి కానీ సంగమ యుగ సంతోషాలు మరియు దాని గాయనము సంగమ యుగంలోనే ఉంటుంది. వీటితోపాటు సంగమ యుగ దివ్య ప్రాప్తులు చాలా గొప్పవి. సంగమ యుగంలో జనాభా తక్కువ కానీ సంగమ యుగానికున్న మహానత, ఆ ప్రాప్తి యొక్క భాగ్యము కొద్దిమంది పిల్లలైన మీకే లభించింది. సంగమ యుగంలోని మొదటి ప్రాప్తి, అతి పెద్ద ప్రాప్తి మీకే లభించింది. స్వయంగా పరమాత్ముని అవతరణ సంగమ యుగంలోనే జరుగుతుంది. సంగమ యుగంలోని బ్రాహ్మణుల మహిమ చాలా శ్రేష్ఠమైనది, ఇందులో ఈరోజు మీరు కూర్చుని ఉన్నారు, ఇది సంగమ యుగ ప్రాప్తి. అందరూ ఎంతో సంతోషిస్తున్నారు. సంగమ యుగము మరియు మీరు, ప్రాప్తిని చూడండి ఎంత ఉన్నతమైన ప్రాప్తి, సంగమ యుగంలోనే భగవంతుడు స్వయంగా వచ్చి పూర్తి జ్ఞానాన్ని ఇస్తున్నారు. ఇప్పుడు ఇస్తున్నట్లుగా జ్ఞానాన్ని ఇస్తున్నారు, ఈ ఇచ్చుటను తక్కువగా భావించకండి. డైరెక్టుగా భగవంతుడు సంగమ యుగంలో సాధారణ రూపంలో ప్రవేశించి ఇస్తున్నారు. ఈ భాగ్యము తక్కువేమీ కాదు. సంగమ యుగపు ఈ జన్మ గొప్పది. అన్ని యుగాల జ్ఞానము, అన్ని యుగాలకన్నా శ్రేష్ఠ సంపాదన, పూర్తి కల్ప జ్ఞానము అన్నీ సంగమంలోనే ప్రాప్తిస్తాయి. ఇతర యుగాలలో లభించనివి, సంగమ యుగంలోనే లభించే ప్రాప్తుల లిస్టు మీ వద్ద ఉండాలి. కనుక, సంగమ యుగము లభించింది అంటే పూర్తి కల్పపు భాగ్యము ఈ చిన్నని యుగం ప్రాప్తి చేయిస్తుంది. బాబా ప్రతి కల్పములో ఈ సంగమ యుగ ప్రాప్తిని కలిగిస్తారు, విశేషమైన ప్రాప్తి ఏమిటి? బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారి, ఈ జన్మ చాలా శ్రేష్ఠమైనది, ఇందులో మీరు పూర్తి కల్పపు జ్ఞానాన్ని పొందుతారు. ఈ భాగ్యము సంగమ యుగంలోనే పరమాత్మ ద్వారా లభిస్తుంది. మరి చెప్పండి, మీరంతా సంగమ యుగ భాగ్యాన్ని తెలుసుకుని ముందుకు వెళ్తున్నారు కదా! ఎందుకంటే సంగమ యుగ మహిమ ఏమిటంటే, సంగమ యుగంలో లభించేది ఇంకెక్కడా లభించదు. బాప్‌దాదాను కలవడానికి వచ్చారు, ఈ భాగ్యము కూడా సంగమంలో లభిస్తుంది. ఈ మిలనము తక్కువైనదేమీ కాదు. చాలా పెద్ద మిలనము. అచ్చా.

తండ్రి జన్మకు స్మృతిచిహ్నము మంచిగా పెట్టారు. సమక్షంలోకి వచ్చేవారు వస్తూనే ఉంటారు, కానీ ఈ ప్రాప్తి యొక్క విలువ చాలా పెద్దది. బాప్‌దాదా కూడా రోజూ ఇటువంటి పిల్లలను చూసి సంతోషిస్తారు వాహ్ కల్పపు భాగ్యశాలి పిల్లలూ వాహ్! స్వయంగా భగవంతుడు కూడా సంగమయుగ బ్రాహ్మణుల మహిమ చేస్తున్నారు. ఎంతటి శ్రేష్ఠ భాగ్యము! ఇది కల్పంలో ఒక్కసారి మాత్రమే పరమాత్మ ద్వారా లభిస్తుంది. లభించింది కదా! ఈ భాగ్యము లభించిన వారు చేతులెత్తండి. లభించిందా? మరి ఈ భాగ్యము తక్కువ భాగ్యము కాదు. వినడానికి నంబరువారీగా తప్పకుండా ఉన్నాకానీ సంగమ యుగపు ఈ భాగ్యము పూర్తి కల్పంలోకల్లా మొదటి నంబరు. అచ్చా, ఇప్పుడు చాలా సమయం అయిపోయింది.

**సేవ టర్న్ గుజరాత్ జోన్ వారిది, 14 వేలమంది గుజరాత్ నుండి వచ్చారు, మొత్తం 22 వేలమంది వచ్చారు:-** గుజరాత్‌వారు బాగా వస్తారు. సంగమయుగ భాగ్యాన్ని గుజరాత్ తీసుకుంది, మంచిది. ఇంకా ఉన్నారు. భిన్న భిన్న భాగ్యాలను భిన్న భిన్న దేశాలు తీసుకున్నాయి. కొద్దిగా వినిపించాము, గుజరాత్‌వారు సగంమంది ఉన్నారు. మంచిది. చెప్పండి, గుజరాత్‌కన్నా ఎక్కువ నంబరు ఎవరిది ఉంది? గుజరాత్ ఇప్పుడు సాంగత్యపు రంగును అంటించుకోవాలి. మంచిది. గుజరాత్ ఎలా అయితే నంబరు తీసుకుందో అలా ఇతరులు కూడా తీసుకోవచ్చు. రెండవ నంబరు అయినా కానీ ఫర్వాలేదు, రెండవ నంబరును తీసుకున్నారు కదా. మంచి కృషి చేస్తారు, ఇకమీదట కూడా చేస్తూ ఉంటారు అని బాప్‌దాదా గుజరాత్‌కు చెప్తున్నారు.

**డబుల్ విదేశీయులు 100 దేశాల నుండి 1200 మంది సోదరీ సోదరులు వచ్చారు:- మంచిది.**

షుమారుగా 1200మంది వచ్చారు, మంచిది. సాకార బాబా ఉన్నప్పుడు, ఎవరెవరు ఏ జోన్ నుండి వచ్చారో వారు అలా చేతులెత్తుతూ వెళ్ళండి అని అనేవారు. చాలామంది వస్తారు, కానీ నడుస్తున్నారు. సేవాధారులు కూడా ఉన్నారు మరియు పేరును బాగా ప్రసిద్ధి చేసారు. ఈ రిజల్టు మీరు బాగా కృషి చేసి వృద్ధి చేసారని చెప్తుంది. పెంచుతారు కూడా. ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు, ముందుకు వెళ్ళగలరు కూడా. అవకాశం ఉంది.

గుజరాత్ వృద్ధిలో ఇప్పటివరకు ముందు నంబరు తీసుకున్నదని తెలుస్తుంది. మంచిది. వృద్ధి అవ్వడము అంటే తమ బ్రాహ్మణుల సంఖ్యను పెంచడము. ఎంత వృద్ధి జరుగుతుందో అంత త్వరగా సత్యయుగం వస్తుందని బాబాకు మంచిగా అనిపిస్తుంది. ఏదైనా నూతన కల్పన చేసి నంబర్ వన్‌గా ఉన్న గుజరాత్ కన్నా ముందుకు వెళ్ళండి. నంబర్

అయితే రాగలదు కదా. ఇందులో అయితే ఎవ్వరూ ఆపలేరు. కానీ వృద్ధి తప్పకుండా కావాలి. ఎందుకంటే పూర్తి ప్రపంచం ప్రకారంగా ఇప్పుడు మన లెక్క ప్రకారం ఎక్కువ లేదు. గుజరాత్ ఇప్పుడు ఎంత ముందుకు వెళ్ళిందో అంతకంటే కూడా ఎక్కువ ముందుకు వెళ్ళవచ్చు. ఎలా అయితే గుజరాత్ తనను తాను ముందుకు తీసుకువెళ్ళిందో, అలాగే ప్రతి ఒక్కరూ, భిన్న భిన్న జోన్ల నుండి వచ్చినవారు, గుజరాత్‌లా వృద్ధి కోసం కృషి చెయ్యవచ్చు. నంబరు మున్ముందుది తీసుకోండి. వీలవుతుంది కదా! లేదు, గుజరాత్‌కన్నా ముందు వెళ్ళలేము అని భావించేవారు చేతులెత్తండి. అయితే మరిప్పుడు వృద్ధిని మరింత ఎక్కువ చెయ్యండి.

**దాదీ జానకితో:-** చాలా కృషి చేస్తారు, గుజరాత్‌ను ముందుకు తెచ్చి చూపించడమే వీరి లక్ష్యము. ఇది ఎవరైనా చెయ్యవచ్చు, ఉల్లాసం అందరిలో ఉంది. ఇప్పుడు మేము ముందు నంబరు తీసుకుంటే బాగుంటుందని అందరూ అనుకుంటున్నారు.

**ఈషూ దాదీగారి స్మృతిని అందించారు, వారు ఇప్పుడు అహ్మదాబాద్‌కు చెకింగ్ కోసం వెళ్ళి ఉన్నారు:-** మధ్యమధ్యలో వీరికి కొంచెం అటూఇటూ అవుతూ ఉంటుంది, ఎక్కువ సమయం ఉండదు. మంచిగా అయిపోతారు.

(ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాన్ని అందించారు)

మంచిది, అందరూ మంచిగా నడుస్తున్నారు! ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు వెళ్తున్నారు. అంత పెద్ద మహారథి అయితే, ఎవరైనా బాధ్యత తీసుకుని మధ్యమధ్యలో రిజల్టును అడుగుతూ ఉండండి. రిజల్టు అడగడం వలన అన్ని విషయాలు తెలిసిపోతాయి. ఇప్పుడు పురుషార్థమైతే అందరూ చేస్తున్నారు, ఇందులో కొంతమందిలో మంచి ఉల్లాసం ఉంది కానీ వారికి కొంచెం బలం కావాలి, దాని వలన వారు కొంచెం ముందుకు వెళ్తారు. అందరూ మంచిగా ఉన్నారు కదా! మందుల అవసరం రావడం లేదు కదా! ప్రతి ఒక్కరూ పురుషార్థం చేస్తున్నారు. బాప్‌దాదా ఏమి చూసారంటే, పురుషార్థం తర్వాత కొంత సమయం బాగా ఉంటారు కానీ కొంత ఎక్కువ సమయం గడిస్తే మరో వైపుకు వెళ్ళిపోతుంది, ఇందుకోసం, ఎలా అయితే క్లాసులు చేయిస్తారో, అందుకు అందరూ కలిసి ఎవరినైనా నియమించండి, నెలకు ఒకసారి లేక రెండు నెలలకు ఒకసారి పరస్పరంలో కలుసుకుని రిజల్టును వ్రాయండి.

**బాప్‌దాదా 80వ శివజయంతి సందర్భంగా శివ ధ్వజాన్ని ఎగురవేసారు మరియు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.**

శివ జయంతి నాడు ముందుగా బాబా గుర్తుకు వస్తారు. శివబాబా కూడా, బ్రహ్మాబాబా కూడా మరియు పెద్ద దాదీలందరూ, అందరూ గుర్తుకు వస్తారు. పూర్తి సభకు, అందరికీ జన్మదిన శుభాకాంక్షలు.

## "పిల్లల ప్రతి ఒక్కరి హృదయపూర్వక ప్రేమ మరియు స్థితి వారి రూపంలో(ముఖంలో) కనిపిస్తుంది, ప్రతి ఒక్కరూ భిన్న భిన్న సంబంధాల ప్రేమతో మిలనం జరుపుకుంటున్నారు, జరుపుకుంటూ ఉంటారు"

ఓం శాంతి. ఈ చైతన్య దీపాల సంగఠనను చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. దీపరాజును కలుసుకునేందుకు ఒక్కొక్క దీపము ఎక్కడెక్కడి నుండో వచ్చింది. ఇంత పెద్ద దీపాల సంగఠనను చూసి దీపరాజు సంతోషిస్తున్నారు, వాహ్ దీపాలు వాహ్! ఒకరినొకరు చిరునవ్వుతో చూసుకుంటున్నారు ఎందుకంటే ఈ మిలనములో తోటివారు పరస్పరం కలుసుకుంటారు, అంతేకాక చాలా కాలం తర్వాత కలుస్తారు. ఈ మిలనము, ఈ మిలనానికి చాలా శ్రేష్ఠ విలువ ఉంది. మామూలుగా అయితే పరస్పరంలో కలుస్తుంటారు, మాట్లాడుకుంటారు, మురళి వింటారు, భోజనం చేస్తారు, ఆత్మిక సంభాషణ చేస్తారు, కానీ ఈ మిలనము ఎంతో ప్రియంగా అనిపిస్తుంది ఎందుకంటే నడుస్తూ తిరుగుతూ ఉన్న దీపరాజు మరియు దీపరాజు పిల్లలు, ఇద్దరి మిలనము జరుగుతుంది. పిల్లలు, 'బాబా, ఓ బాబా!' అంటారు, బాబా, 'చెప్పండి పిల్లలూ, మధురమైన పిల్లలూ!' అంటారు.

ఈరోజైతే బాబా మీ కోసమే వచ్చారు అందుకే దీని పేరు దీపావళి. దీపాల మిలనము. ఒకవేళ మీరు శ్రద్ధగా సమయాన్ని వెచ్చించి చూస్తే, ఒక్కొక్క దీపం నుండి, ప్రతి ఒక్కరి ముఖం నుండి ఎంతో మధురాతి మధురమైన మనసులోని మాటలు వినిపిస్తాయి. ఒక్కొక్కరి ముఖము వారి మనసులోని అనేక విషయాలను స్పష్టం చేస్తుంది. ఇప్పుడు ఈ సమయంలో మనసులో ఏముందో అది కొందరిలో అయితే బయటకు వ్రాసినట్లుగా కనిపిస్తుంది ఎందుకంటే బాబా ఎదురుగా కనిపించాలంటే అందుకు సమయం చాలా కొంచెం ఉంది. విదేశాలు కావచ్చు, భారతదేశం కావచ్చు, బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా. ఈ మిలనమును అతి స్నేహ స్వరూపంగా చూడాలనుకుంటే మధువనంలో చూడండి. ఇప్పుడు ప్రతి ఒక్కరి హృదయంలో ఎవరున్నారు? బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా. ఎంతటి సుందరమైన మిలనము! పిల్లలు ప్రతి ఒక్కరూ తమ నోటితో లోలోపల అనుకునే మాటలైతే రికార్డు అవుతున్నాయి కానీ ఇప్పుడు వారి ముఖం రికార్డులో కూడా స్పష్టంగా వస్తుంది మరియు మిలనం కూడా జరుగుతుంది. ఇప్పుడు ఒకటేసారి ఇంతమందితో కలుస్తున్నాము. ఈ హృదయపు మిలనము తండ్రి మరియు పిల్లల రూపంలో, సహచరుల రూపంలో, సఖుల రూపంలో ఎంత ప్రియంగా ఉంది. మీరే తల్లి, మీరే తండ్రి... మీరే సర్వస్వం అన్న మీ పాట ఉంది కదా. మీరు ఇక్కడకు వచ్చి చూడండి, పిల్లల మనసులో, ఏ సమయంలో ఏ రూపంలో స్మృతి ఉంటుందో, ఆ సమయంలో వారి ముఖంలో ఆ మిలనపు రూపం కనిపించేస్తుంది. అది ఎంతో ప్రియంగా అనిపిస్తుంది. అందరి హృదయాలలో నడుస్తూ తిరుగుతూ, పనులు చేసుకుంటూ కూడా హృదయాభిరాముడు హృదయంలో కనిపిస్తున్నారు. ఈ మిలనము కొద్ది సమయం కోసమే అయినా కానీ ఎంత ప్రియమైనది! ప్రతి ఒక్కరి హృదయంలో విశేషంగా నా బాబా అని ఉంది. "వాహ్ బాబా వాహ్! మీరు పిల్లలందరికీ మీ హృదయపు తునకనే ఇచ్చేసారు". ప్రతి ఒక్కరి హృదయంలోకి చూస్తే, ఆ హృదయానికి నమూనాను గీసేవారు ఉంటే అది చూసి మీకు చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది – ఒకరు ఒక రూపంలో, మరొకరు మరొక రూపంలో, ఒక్కరినే గుర్తు చేస్తున్నారు.

ఈ సభను విడిచిపెట్టండి, ఈ సమయంలో ఇక్కడున్నవారైనా లేక సెంటర్లలో ఉన్న పిల్లలందరి మనసులోనైనా ఎవరు కనిపిస్తున్నారు, మెజారిటీ? ప్రతి ఒక్కరి ఇప్పటి ముఖాన్ని ఒకవేళ ఫోటో తీస్తే అందరిదీ ఎంతటి సంతోషకర హృదయం కనిపిస్తుంది! తండ్రి మరియు పిల్లల ఈ మిలనము హాయినిస్తుంది. మీ హృదయంలో ఎవరున్నారు అని ఎవరినైనా అడిగితే ఏమని జవాబు వస్తుంది? నా బాబా, మధురమైన బాబా, నా ప్రియుడు అంటారు. ప్రతి ఒక్కరి ముఖమును ఫోటో తీస్తే అందరి ముఖాలలో తేడా కనిపిస్తుంది. అందరి మనసులు మాట్లాడుతున్నాయి, మనసు నుండి వచ్చే ఆ మాటలు ఏమిటి? అందరి భావము ఒకటే కానీ భిన్న భిన్న మాటలలో చెప్తున్నారు. అందరి హృదయాలనుండి వినిపించేది ఒక్కటే, "మా హృదయ రాజు వచ్చేసారు". అందరి హృదయాలను చూడండి, మనసును ఫోటో తియ్యగలిగే ఫోటోగ్రాఫర్ ఇంకా రాలేదు. బాబా హృదయంలో పిల్లలందరూ ఎలా ఇమిడి ఉన్నారో ఆ దృశ్యాన్ని ఒకవేళ మీరు కూడా చూస్తే ఇక చూస్తూనే ఉండిపోతారు ఎందుకంటే ఇక్కడ ఈ సమయంలో ప్రతి ఒక్కరి హృదయపు నమూనా స్పష్ట రూపంలో ఉంది. ప్రతి ఒక్కరూ తమ మనసులో ఉన్న విధంగా కనిపిస్తే చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది, ఒకరు ఒక రూపంలో, ఇంకొకరు ఇంకో రూపంలో, ఒక్కో సమయంలో ఒక్కో పోజుతో మిలనమును జరుపుకుంటున్నారు, అది చూడదగ్గ దృశ్యము. ఒకరి దగ్గర పిల్లవాడి రూపంలో, మరొకరి వద్ద తల్లిదండ్రుల రూపంలో, సఖుని రూపంలో, భిన్న భిన్న రూపాలలో ఉన్నారు. ప్రతి ఒక్కరూ తమ రూపం యొక్క నమూనాలో మునిగి ఉన్నారు. కొందరు నా బాబా అంటున్నారు, మరి కొందరు నా హృదయ హారము అంటున్నారు. భిన్న భిన్న రూపాలతో, భిన్న భిన్న ప్రేమపూర్వక సంబంధాలు ఉంటాయి కదా, అవి ప్రతి ఒక్కరి మనసు అనే ముఖంలో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి

మనసు యొక్క ఫోటోను చూసి బాప్‌దాదా ఎంత సంతోషిస్తుండవచ్చో మీరు ఆలోచించండి. ఈ సాధారణ రూపంలో కాదు కానీ సాధారణ రూపంలో కూడా మనసులో ఏ రూపంలో గుర్తు చేసుకుంటున్నారో ఆ రూపంలోనే కనిపిస్తున్నారు. మరి చెప్పండి, ఎంత బాగా అనిపిస్తుండవచ్చు! మనసు యొక్క ఫోటో, ఈ ముఖమైతే కనిపించనే కనిపించదు.

మరి బాప్‌దాదా కొన్నిసార్లు సాకార రూపంలో ఇమర్జ్ అవుతారు, క్లాసు రూపంలో కనిపిస్తారు, అందరూ కూర్చున్నది ఈ సంగమయుగ రూపంలోనే అయినా కానీ అందులోని ఆంతరిక రూపాన్ని చూడాలనుకుంటే అది కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి హృదయం సంతోషమనే ఊయలలో ఊగుతుంది. బాప్‌దాదా పిల్లల సాధారణ రూపాన్ని చూడటం లేదు. సంబంధాల స్వరూపంలో తండ్రి మరియు పిల్లల స్వరూపంలో, అంతేకానీ ఇమర్జ్ చేసుకుంటే సాధారణంగానే వస్తారు అని కాదు, కానీ హృదయపూర్వక ప్రేమ స్వరూపం ప్రత్యక్షంగా ఉంది. మరి మీరు చూడండి, అందరి మనసుల పూర్తి స్థితి, ఇప్పుడు ఈ సమయంలో సభలో కనిపిస్తుంది. బాప్‌దాదాకు ఎంత ప్రేమ ఉంది! ప్రతి ఒక్కరి లోతైన హృదయపూర్వక ప్రేమను చూసి ఎంతగా ఒక్కొక్కరి పట్ల స్నేహాన్ని ప్రత్యక్షంగా కనబరుస్తున్నారు. ఏ మూలన కూర్చున్నాకానీ, మూల ఎక్కడ, మేము ఎక్కడ, కానీ ప్రతి ఒక్కరి ముఖము బాప్‌దాదాకు సమీపంగానే కనిపిస్తుంది. ఏ వస్తువునైనా పెద్దది చేసి మరియు నేచురల్ రూపంలో చూస్తే ఎంత తేడా కనిపిస్తుంది! బాప్‌దాదా ఎప్పుడు వచ్చినా కానీ మీ వాస్తవిక రూపాన్నే చూస్తారు, వారి హృదయం నుండి ఏమని వెలువడుతుంది? వాహ్ పిల్లలూ వాహ్! సమ్ముఖంగా కలవడానికైతే కొద్ది సమయమే లభించింది, మాట్లాడుకోవడమైతే హృదయంతోనే చేసుకోగలం కదా. సమ్ముఖంలో మాట్లాడుకున్నట్లుగానే మనసులోని మాటలను మనసు ద్వారానే మాట్లాడుతాము. సమ్ముఖ అనుభవము, సంతోషము, మనసు నిండటము, ఈ అనుభవాలు మనసుకు ఎంతగానో నచ్చుతాయి. ఒకవేళ ఎవరైనా చివరలో కూర్చున్నా కానీ మనసులో ఎవరికైతే స్మృతి పక్కాగా ఉంటుందో, వారు 'నేను బాబాతోపాటు కూర్చున్నాను' అని అనుకుంటారు. సాథి(తోడు) మరియు సాక్షి, రెండు రూపాలు కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరి మనసులోని అనుభవాలు వేర్వేరుగా ఉంటాయి. బాబా స్మృతి చాలా బాగా అనుభవం అవుతుందని అందరూ అంటారు కానీ అనుభవాలలో కూడా భిన్న భిన్న రూపాలున్నాయి. మెజారిటీ హృదయాలలో సంగమ రూపమే మిలనంలో ప్రియంగా అనిపిస్తుంది ఎందుకంటే ఒరిజినల్ ఫీలింగ్ వస్తుంది. తండ్రి మరియు పిల్లల మిలనము చాలా ప్రియంగా అనిపిస్తుంది. చివరలో కూర్చున్నా కానీ, అదీ ఇక్కడి లెక్కతో, అందరూ హృదయంలో ఉన్నారు. హృదయాభిరాముడు మరియు పిల్లల హృదయము, ఈ మిలనము ఎంత ప్రియమైనది! మరి ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఎక్కడ కూర్చున్నారు? కుర్చీ మీదనా? ప్రతి ఒక్కరూ తమకున్న ప్రేమ అనుసారంగా ఆ స్థానంలోనే కూర్చున్నారు. మరి చెప్పండి, ఈ సభ ఎలా అనిపిస్తుంది? ప్రతి ఒక్కరి మానసిక చిత్రము ఇప్పుడు ఏ విధంగా ఉంది? అందరి మానసిక చిత్రము ఇప్పుడు బయటకు స్పష్టంగా కనిపిస్తుంది. సభ ఎంతో బాగా అనిపిస్తుంది. ప్రతి ఒక్కరి హృదయ చిత్రము ఉంది. అందరి ముఖాలు చాలా సుందరంగా, నల్ల నల్లగా కాదు, స్నేహంలో నిండి ఉన్న వారికి మేకప్ జరుగుతుంది, మరి చెప్పండి, సభ ఎలా అనిపిస్తుంది? ఇటువంటి సభను బాబా చూడగలరు, సెకండులో బాబా ఎదుట వారి స్థితి అనుసారంగా వారి రూపం కనిపించేస్తుంది. సభ చాలా సుందరంగా కనిపిస్తుంది. కొందరు తెల్లగా, కొందరు నల్లగా, కానీ బాబాకు మాత్రం తపనలో మునిగి ఉన్న పిల్లల చిత్రమే కనిపిస్తుంది. మీకున్న తపనను మీ ముఖంలోనే మీరు చూడవచ్చు. ప్రతి ఒక్కరి ముఖము వర్తమాన సమయంలో ఉన్న తపనను ప్రత్యక్షంగా చూపిస్తుంది.

సమయానుసారంగా మాతల సంఖ్య తక్కువేమీ లేకపోవడాన్ని బాప్‌దాదా చూసారు. వారు ఇంకా ఎక్కువ వస్తున్నారు. కాళ్ళ నొప్పులు ఉన్నాకానీ వారికి ఏవో ఒక స్పెషల్ కాళ్ళు లభించేస్తాయి. ఇటువంటి పిల్లల మధ్య బాప్‌దాదాకు ఎంత మంచిగా అనిపిస్తుంది! వాహ్! భక్తిలో వీరిని రకరకాలుగా చూపిస్తారు. ఈ రోజు వచ్చినప్పుడు బాప్‌దాదా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూస్తారు. పిల్లలు కూడా అదే స్నేహ రూపంలో కనిపిస్తారు. ప్రతి ఒక్కరి హృదయం నుండి వాహ్ బాబా వాహ్! అన్న పాటే వినిపిస్తుంది. బాబాకు పిల్లల భిన్న భిన్న రూపాల పాట మంచి స్వరంతో వినిపిస్తుంది. ఒకరు ఒక విధంగా, ఇంకొకరు ఇంకో విధంగా కాదు, అందరిదీ ఒకే అలంకరణ, అందరూ ఒకే తపనతో కనిపిస్తున్నారు. మీ అందరి ముఖాలు కొంతైతే మారుతాయి, అవే ముఖాలు కానీ లోపల ఉన్న ప్రేమ స్వరూపం బయటకు కూడా కనిపిస్తుంది. బాప్‌దాదా రావడంతో, పిల్లలకు ఎక్కువ కష్టం కలుగుతుండవచ్చు కానీ హృదయపు ఆనందంతో దూరదూరాల నుండి ఎంతో తపనతో వచ్చే పిల్లల ముఖాలను చూసి బాప్‌దాదా మనసులోనే మాట్లాడుతారు.

ఇప్పుడు ఇన్ని స్పీకర్లను అయితే పెట్టలేరు, మనసు యొక్క స్పీకర్‌ను పెట్టవచ్చు. అందరూ కలుస్తున్నారు కదా! ఏది ఏమైనా కానీ కలుస్తున్నాము కదా అని అందరూ అంటారు కదా! మీరేమంటారు? ఇంత దానితోనే సుఖం కలుగుతుందా? కలుగుతుందా? చాలా సమయం ఉండాలి అన్న కోరిక అయితే ఉంటుంది. కానీ డ్రామా అనుసారంగా ఇలాగే వీలుంది అని

బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి కోరిక అనుసారంగా, ఇంతమంది కూర్చుని ఉన్నారు, ప్రతి ఒక్కరి కోరిక వేర్వేరుగా ఉంటుంది. కానీ ప్రేమతో జరిపిన మిలనము 10 నిమిషాలే అయినా కానీ, అది 10 నిమిషాలు కాదు. ఒక విధంగా చూసుకుంటే కొద్ది సమయమే అనిపిస్తుంది, మరో విధంగా ఆలోచిస్తే ఎక్కువ సమయంగా అనిపిస్తుంది. బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ చూసి సంతోషిస్తారు కూడా, చూడండి, ఎక్కడెక్కడి నుండో మూలమూలన కూర్చుని ఉన్నారు. కానీ ఇంత సమయంలో సంతోషపడ్డారు కూడా, బయటకు మాత్రమే కాదు, మనస్ఫూర్తిగా కూడా ఎందుకంటే మరింకే విధంగానూ జరగలేదు కదా! ప్రతి ఒక్కరూ మాకూ కొంత సమయం కావాలి అని కోరుకుంటారు, ఈ కోరికైతే పెరుగుతూ ఉంటుంది, ఇది బాప్‌దాదాకు కూడా తెలుసు కానీ అస్సలు లేని దానికన్నా ఇలా జరగడం ఇష్టమే కదా. అస్సలు లేదు అనేకన్నా జరుగుతుంది కదా.

మీకు కష్టంగా లేదు కదా! ఎండాకాలం, ఎండలో రావడము-వెళ్ళడము, అంటే ముందుగా ఎండల కాంతి, ఆ తర్వాత మిలనము. సాధనాలను కూడా ఉపయోగిస్తారు కానీ కలియుగం కదా, కలియుగంలో అన్ని సాధనాలు లభించడం అన్నది అసంభవం. మనం సంపన్నం అవుతాము, సమాప్తి కూడా జరుగుతుంది. కానీ ఆ ఒక్క నిమిషం యొక్క మిలనం కూడా చాలా ప్రియంగా అనిపిస్తుంది. బాబా కూడా ఒక్క రోజులో ఇంతమంది పిల్లలను కలుసుకుంటారు, బాబాకు కూడా మంచిగా అనిపిస్తుంది. అస్సలు మిలనం లేనిదానికన్నా ఇది మంచిది కదా. ఎందుకంటే ఎక్కువ చేస్తే ఏదో దూరంగా కలిసినట్లు అనిపిస్తుంది. బాబాకు కూడా పిల్లలపై ప్రేమ ఉంది కదా! మరి ఒక్కరి కోసం ఇంతమందితో కలవడము, ఇదైతే కలవడానికి అతి ప్రియమైన సమయము అయినప్పటికీ కలుస్తున్నాము కదా. పేరు ఏమి పెడ్తారు? ఎలా కలిసినా కానీ, బాబాను కలిసి వచ్చాము అనే అంటారు కదా. ఈ మధ్యకాలంలో వేడి, చలి వస్తున్నాయి, కలుస్తున్నాయి, పెరుగుతున్నాయి, ఇలా నడుస్తూనే ఉంది. మొదట్లో సభలు ఇంత పెద్ద పెద్దగా ఉండేవా! ఇప్పుడైతే సాధారణమైపోయింది. ఒక్క సభలోనే ఎన్ని పట్టణాల నుండి, తమ తమ స్థానాల నుండి వచ్చి కలుస్తారు! తమ స్థానాల నుండి వచ్చి ఒక స్థానంలో అయితే కలిసారు కదా. అయినప్పటికీ ప్రయత్నిస్తారు, ఎంత సమయం బాబా ఎదురుగా కూర్చున్నారో అంత సమయం మిలనం చేసుకుంటారు, అందరికీ తమ సాధనాలైతే ఉంటాయి. పెద్ద మైదానంలో ఉంటే బాబాకు ఇష్టమే కానీ పెద్ద మైదానంలో వినడము, అర్థం చేసుకోవడము కొంచెం కష్టమవుతుంది. ఇప్పుడు సమయం సమీపిస్తుంది, అయినా కానీ మిలనమైతే జరుగుతుంది కదా. ఇంత దూరదూరంగా, ఎంత దూరం నుండి కలుస్తున్నారు. బాబాకు కూడా నచ్చుతుంది. కేవలం ఓర్పుతో లభించిన ప్రోగ్రాము అనుసారంగా నడుచుకోండి. పిల్లలు కొంచెం అలజడిలోకి రావడాన్ని బాబా చూసినప్పుడు మనసు నొచ్చుకుంటుంది కదా! కానీ తండ్రి మరియు పిల్లల ఈ మిలనము వీడేది కాదు. వచ్చిన వారందరూ, కష్టంగా ఉన్నా లేకపోయినా, మంచిగా లభించినా లేక కొంచెం కష్టమయినా, బాప్‌దాదా అందరినీ కలుసుకుంటున్నారు. కొద్దిగా కష్టమేమైనా కలిగి ఉన్నా కూడా దానికోసం కూడా ఏర్పాట్లు జరుగుతాయి, చేస్తారు తప్పకుండా. ప్రతి ఒక్కరూ మేమూ కలిసి వస్తాము అని అనుకుంటారు, ఆ ఏర్పాట్లు కూడా చూడండి, సేవను ఇంకొంచెం ముందుకు నడిపించండి. నిమిత్తమై ఉన్న ఆత్మల సేవను చేసి దీనిని పెంచవచ్చు కానీ ఇందుకు ధైర్యమున్నవారు కావాలి. లేకపోతే నలుగురు పోలీసులు రాగానే రెండో రోజు నుండి అందరూ భయపడిపోతారు, కనుక ఇటువంటి హంగామా కూడా చెయ్యకూడదు. ప్రభుత్వానికి కోపం తెప్పించకూడదు. జరిగేది జరగకమానదు. అంతేకానీ సుఖ సాధనాలు కదా అని అనుకోవద్దు. ఈ విధంగా మిలనం జరగడం కూడా మంచిదే అని భావించేవారు చేతులెత్తండి. అందరూ చేతులెత్తారు. ఇంకా మంచిగా చెయ్యవచ్చు కదా అని మీరు అనుకుంటారు కానీ అన్నిటినీ చూడాల్సి ఉంటుంది. మన దాదీ చూడండి, ఎంత వయస్సు వచ్చింది. వీరికన్నా పెద్దవారు కూడా ఉండవచ్చు. ఎందుకంటే ఈనాటి సభలో వృద్ధులు ఎక్కువగా కనిపిస్తున్నారు. మీకు ఇష్టమే కదా. వద్దనుకున్నా కూడా ఇష్టమే. ఇలా ఉండాలని అనుకోవడం లేదు, కానీ చెయ్యాల్సి వస్తుంది. మన రాజ్యం ఉన్నప్పుడు ఎన్ని సాధనాలు ఉంటాయంటే అన్నింటినీ పూర్తిగా ఉపయోగించము కూడా, అన్ని ఉంటాయి. సాధనాలు ఉండాల్సిన సమయంలో ప్రతి ఒక్కరూ ఈ ఏర్పాటు ఉంటే ఇంకా బాగుండేది అని అనుకుంటారు. బాప్‌దాదాను పిల్లలు కలిసినప్పుడు ఒక్కొక్కరితో కలవడమైతే కష్టం, కానీ అందరి నుండి దృష్టి తీసుకుంటారు మరియు ఇస్తారు. మీకు ఈ హాల్ అయినా లభించింది, చాలా మంచిది. కొంచెం ఎండలు సహించాల్సి వస్తుంది, సరిగ్గా వినిపించకపోవచ్చు, ఇలా జరుగుతుంది కానీ నెమ్మది నెమ్మదిగా అన్నీ చక్కబడ్తాయి, చేస్తూ ఉంటారు. కానీ తండ్రి మరియు పిల్లల మిలనము ఉండనే ఉంది. అంతేనా లేక దీనికన్నా లేకపోతేనే మంచిది అనుకుంటున్నారా? లేదు. బాబాకు కూడా పిల్లలు గుర్తుకొస్తారు కదా. బాబాకు గుర్తుకు రారు అని కాదు. బాబాకు కూడా గుర్తుకు వస్తారు, చాలా రోజులయింది, పిల్లలను కలవలేదు అని అనుకుంటారు. కానీ అన్నీ చూసుకోవాలి కదా. బాబా కలిసినప్పుడల్లా పిల్లలు ఎంతో ప్రియంగా అనిపిస్తారు. కొంచెం ఎండ, కొంచెం చెమటను సహించాల్సి రావచ్చు కానీ బాబా ముందు ఇవన్నీ ఏపాటి! భక్తిలో ఏమేమి చేసేవారిమి? ఇదైతే జ్ఞానము. సౌకర్యం అయితే లభిస్తుంది కదా.

మంచిగానే కూర్చున్నారు కదా. సౌకర్యంగా ఇక్కడ పడుకోలేదేమో కానీ సరిగ్గా కూర్చున్నారు కదా. ఇలాగే ఉండాలి కూడా, ఒకవేళ ఇక్కడ పడుకునే ఏర్పాట్లు ఉంటే సగంమంది పరంధామానికి వెళ్ళిపోయి ఉండేవారు. బాప్‌దాదా ఎప్పుడు రావాల్సి ఉంటుందో, అప్పుడు దృశ్యాలు కనిపిస్తుంటాయి. ఇదైతే జరుగుతుంది. ప్రకృతి కూడా మనకు చాలా సహాయం చేస్తుంది. ఎక్కడ బస్‌స్టాండు లేదో అక్కడ బస్‌స్టాండ్ తయారువుతుంది. ఎక్కడెక్కడ కష్టంగా ఉందో అక్కడంతా సరి చెయ్యాలని ప్రయత్నిస్తున్నారు. కానీ కావలసినదల్లా హృదయపు తపన మరియు కొంత బస్‌స్టాండులో ఉండటము, వచ్చినా కానీ దూరంగా కూర్చుంటారు. ఇప్పుడు ఈ సభలో ఎవరైతే చివరలో కూర్చున్నారో వారికేమి కనిపిస్తుంది! కానీ అందరూ డ్రామా అనుసారంగా మంచి మిలనం జరుపుకుంటున్నారు, జరుపుకుంటూ ఉంటారు. ఇష్టమే కదా! ఇంతమంది కూర్చున్నారు, ఇలా కూర్చున్నారు. మరి ఇష్టమేనా! దీని గురించి కూడా ఆలోచిస్తారా? ఈ జెండాలను ఊపుతున్నారు, పాపం వారికి రావడం పోవడం ఇబ్బందిగా ఉంటుంది కదా. అయినా కానీ మనసు పెద్దది. ఎంత పేదవారో అంత పెద్ద మనసు ఉంటుంది. అచ్చా. ఇప్పుడు దీనిని కూడా సమాప్తి చెయ్యాల్సి ఉంది.

**సేవ టర్న్ యు.పి, బనారస్ మరియు పశ్చిమ నేపాల్ వారిది, 13 వేలమంది యు.పి నుండి వచ్చారు, మొత్తం 27 వేలమంది వచ్చారు:-** ఎక్కువమంది యు.పి నుండి ఉన్నారు. ఇక్కడ బాగా కనిపిస్తుంది. మేమైతే చాలా శ్రమించాము, మీరైతే సుఖం సమయంలో వచ్చారు. మా రోజుల్లో అయితే స్కూటర్ కూడా లేదు. ఇవన్నీ తర్వాత నెమ్మది నెమ్మదిగా వచ్చాయి. సంతోషంగా ఉన్నారు. సంతోషంగా కలుస్తూ ఉందాము.

**డబుల్ విదేశీయులు 50 దేశాల నుండి 900 మంది వచ్చారు:-** కష్టంగా ఉండి ఉండవచ్చు. మేము మొదట్లో ప్రారంభించినప్పుడు ఎలాంటి స్థితి ఉండేది, కానీ ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా అర్థమయింది. ఇది ఇష్టమే కదా. ఇది ఇలా జరిగితే కూడా ఇష్టమే కదా! అచ్చా. అందరూ తెలివైనవారే. అర్థం చేసుకోగలరు. చెప్పాల్సిన అవసరం కూడా లేదు. ఇది ధరలు పెరుగుతున్న సమయం కనుక దాని అనుసారంగా ఏర్పాట్లు చెయ్యడం జరుగుతుంది. సహజంగా ఎంత చెయ్యగలిగితే అంత చెయ్యడంపై అటెన్షన్ ఉంటే చాలు. కానీ ఏదో ఒక కారణం చేత డబ్బులు పెంచవలసి వస్తుంది, అయినా కానీ బాబా మనకు తోడుగా ఉన్నారు, మనకు పరిష్కారాన్ని ప్రభుత్వం కూడా ఇస్తుంది.

మంచిది కదా, మీకు ఇష్టమే కదా! అందరూ ఎంతో ప్రశాంతంగా కలుస్తారు కూడా మరియు కలిసి వెళ్తారు. ఇంటికి వెళితే ఆహారపానీయాలు రెండు పూటల లభిస్తాయి. ఏ సౌకర్యం ఉంటే బాగుంటుంది అని మీకు అనిపిస్తుందో అది చెప్పండి. చెప్పిన తర్వాత ఎందుకు అవ్వలేదు, ఎందుకు అవ్వలేదు అని ఒత్తిడి తీసుకురావద్దు. ఎంత వీలైతే అంత మీ మాట వినడం జరుగుతుంది.

**దాదీలతో:-** ఏ కష్టమూ లేకుండా సహజంగా అయ్యేట్లు చూడండి అని అందరూ బాబాకు చెప్తారు. అవుతుంది అని బాబా చెప్తున్నారు. (దాదీ జానకిగారిని తమ వద్ద కూర్చోబెట్టుకున్నారు) మీరొక్కరు విశ్రాంతిగా కూర్చుంటే అందరూ కుర్చున్నట్లే. ప్రోగ్రాము అయితే మీరే తయారు చేస్తారు కదా. మీరే యజమానులు కదా.

(మోహిని అక్కయ్యగారి 75వ జన్మదినం జరిపారు, మోహిని అక్కయ్య బాప్‌దాదాకు సుందరమైన మాలను వేసారు, బాప్‌దాదా మోహిని అక్కయ్యకు మాలను వేసారు):-

ఏదైతే తయారు చేస్తున్నారో అది జనరల్‌లో ఉపయోగిస్తున్నారు. ఎటువంటి ఫిర్యాదు రాలేదు. నెమ్మది నెమ్మదిగా ఉన్న కష్టాన్ని సమాప్తం చేద్దాము. అటెన్షన్ పెడ్దాము.

**ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు:-** అంతా మంచిగా ఉన్నారా! మీటింగ్ చేస్తున్న కొద్దీ అంతా స్పష్టమవుతూ ఉంటుంది. (పుణె జగదాంబ భవనం ప్లానును బాప్‌దాదాకు చూపించారు) (బృజ్‌మోహన్ అన్నయ్య సి.డి ఓపనింగ్ చేయించారు)

**ఈషూ అక్కయ్యతో:-** ఆరోగ్యం బాగుంది కదా.

**ఎస్.డి.ఎమ్‌గారు మరియు ఎస్.పిగారు బాప్‌దాదాను కలుస్తున్నారు:-** ఇప్పుడు కలిసారు కదా. (చాలా మంచి సహయోగాన్ని ఇస్తారు) దేశం పని కదా. అందరూ చెయ్యాలి. ఇది దేశానికి సంబంధించిన పని, బ్రహ్మాకుమారీల పర్సనల్ పని కాదు.

అచ్చా. ఇప్పుడు అందరూ కలిసారు. ఇప్పుడిక ముందు కూడా మిలనం జరుగుతూ ఉంటుంది. ఎప్పుడూ ఎలా ప్రోగ్రాము తయారు చేస్తారో అలా చెయ్యండి.

**(ఈ రోజు బాప్‌దాదా శాంతివన్‌లో వచ్చారు కానీ పిల్లలను భవిష్య రాజధాని ఢిల్లీలో షికారు చేయించారు, కనుక ఢిల్లీ స్థానాలను పదే పదే గుర్తు చేసారు)**

15-11-16 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

ఓం శాంతి. చూడండి, చాలా సమయం తర్వాత ఇంతమంది సోదరీసోదరులు ఇక్కడివరకు కలుసుకోవడానికి వస్తున్నారు. బాబాను కలుసుకోవడానికి, ఎక్కడ ఎటువంటి విషయాలు ఉన్నాకానీ ఇక్కడకు రావలసిందే. ఎన్నో సాధనాలను తమ వెంట పెట్టుకుని చాలా ప్రేమతో మిలనము చేసుకుంటారు. బాప్‌దాదా కూడా ఒక్కొక్క రత్నాన్ని చూసి సంతోషిస్తున్నారు, ఎంతో దూరం నుండి కలుసుకోవడానికి వస్తారు. బాబా కూడా కలవడానికి వస్తారు, పిల్లలు కూడా కలుసుకోవడానికి వస్తారు. ఇక్కడ ఎటువంటి సాకులు లేక అభ్యంతరాలు ఉండవు. బాబా కూడా వస్తారు, పిల్లలు కూడా వస్తారు. ఇద్దరి మనసులలో ఎంత స్నేహము, ఎంత ఉత్సాహము ఉన్నాయంటే సదా ఎగురుతూ ఉంటారు. ప్రతి ఒక్కరూ తమ మనసును కూడా ప్రశ్నించుకోవచ్చు ఎందుకంటే ప్రతి ఒక్కరి మనసులలో ఈ ఉల్లాసమైతే ఉంది – సాకారంలో బాబా ఎంతో దూరం నుండి వస్తారు, బాబా కూడా దూరం నుండి వస్తారు, పిల్లలు కూడా దూరం నుండి వస్తారు. ఈ మిలనము కూడా మరో శోభను తీసుకువస్తుంది. ప్రతి ఒక్కరి మనసులలో ఉల్లాసము ఎంతో ఉంది. ఎక్కడికి వెళ్తున్నాము! బాబాను కలవడానికి. బాబాను కలవడమైతే మంచిదే కానీ ఎక్కడినుండి ఎక్కడికి వచ్చి చేరుకున్నారు, ఇదే అందరూ చూస్తూ ఉంటారు. (ఈరోజు బాబా అందరినీ భవిష్య రాజధాని ఢిల్లీలో షికారు చేయించారు) ఈరోజు బాబాను కలిసారు కానీ ఢిల్లీలో కలిసారు. భగవంతుడు మా కోసం వచ్చారు అని ఢిల్లీవారు తమ భాగ్యాన్ని ఎంతో గొప్పగా భావిస్తారు. ఆరంభంలో ఇన్ని మేళాలు జరగలేదు. ఇప్పుడు బాబా మరియు పిల్లలు ఎక్కడ కలుసుకుంటున్నారు? తెలుసు కదా? ఎక్కడ కలుసుకుంటున్నారు? బాప్‌దాదా కూడా ఎంతో సంతోషంగా కలవడానికి ఎక్కడకు వచ్చారు! ఢిల్లీలోనా లేక మధువనంలోనా? అందరూ ఎంత నిండుగా అయ్యారు. ఈ సమయాన్ని ఎంత సమయం గుర్తు చేసారు, ఎప్పుడు ఆ తారీఖు వస్తుంది, ఎప్పుడు తండ్రి మరియు పిల్లల మిలనము జరుగుతుంది అని ఎంత కాలంనుండి గుర్తు చేసారు! ఎప్పుడు వస్తుందా ఆ రోజు అని అందరూ గుర్తు చేసుకుంటూ ఉంటారు. ఈ రోజు వచ్చేసింది. ఈ మిలనము కూడా విశేషమైన రోజు. మేము ఎక్కడకు వచ్చాము అని అందరికీ ఎంతో సంతోషము కలుగుతుంది. ఎక్కడకు వచ్చారు? ఢిల్లీకి వచ్చారా లేక మధువనానికి వచ్చారా! మధువనంలో అయితే వేరే విషయము కానీ ఈరోజు ఢిల్లీలో వచ్చారు. అందరూ ఎంతో సంతోషిస్తున్నారు, దూరంవరకు చేరుకోలేని వారు, వారికోసం అయితే స్వర్గంలోకి వెళ్తున్నట్లే, ఎంతో సంతోషకర విషయము ఇది. ప్రతి ఒక్కరి మనసును ప్రశ్నించండి, ఇప్పుడు మీరు చేరుకున్నారు. ఈరోజు ఎంతో సుందరమైనది మరియు మన బాబా అయితే అతి సుందరమైనవారు. ఢిల్లీలో వచ్చారు! ఢిల్లీలో రాజ్యం అయితే చెయ్యాలి కానీ ముందు ఢిల్లీలో సేవ అయితే చెయ్యాలి. మరియు బాబాతో కలవాలి కూడా. చూడండి, కొంతమందికి బాబాను కలుసుకోవడం చాలా కష్టమైన విషయము. బాబా కూడా ఉండలేరు. అచ్చా, ఈ మజా కూడా తీసుకోండి. పిల్లలు కూడా చాలా తెలివైనవారు. అన్ని వైపుల ఉన్న పిల్లల ప్రేమను బాబా చూసినప్పుడు, పిల్లలు అన్నీ చూడాలి అని బాబా కూడా ఆలోచిస్తారు. ఇప్పుడు ఆబూలో ఉన్నారు, ఆబూలో ఏమేమి చూస్తారు? ఉన్న కొన్నిటిని చూసేసారు. ఇప్పుడు ఏమి చూస్తారు! అందుకే ఈ ప్రోగ్రామును తయారు చెయ్యడం జరిగింది. దగ్గరలో ఉన్న జైపూర్ వంటి ముఖ్య స్థానాలను చూడండి. మీకు కూడా ఇష్టమే కదా. ముఖ్య స్థానాలను చూడండి. బాబా అయితే పిల్లలను తిప్పాలి కదా.

ఢిల్లీ అయితే మన రాజ్యంలో నంబర్‌వన్. ఢిల్లీలో రాజ్యం చేస్తారు కదా. మీ రాజ్యం ఎక్కడ ఉంటుంది? ఢిల్లీలో రాజ్యం చేస్తారు కదా! మీ కోసం రాజ్యం తయారవుతుంది. అందరూ ఎంతో సంతోషంగా చేరుకున్నారు, చూడండి. పిల్లలైతే రాజ్యం అక్కడే చెయ్యాల్సి ఉంటుంది అని బాబాకు కూడా సంతోషంగా ఉంటుంది. మీరు ఢిల్లీలో రాజ్యం చేస్తారు కదా.

(రాజ్యం ఢిల్లీలో చేస్తాము తపస్సు శాంతివన్‌లో చేస్తాము) అందరికీ చాలా సమయం నుండి మేము మా

రాజధానిని చూడాలి, ఎక్కడ రాజ్యం చేసామో చూడాలి అని మనసులో ఉంది. రాజ్యం అయితే మీరే చేస్తారు కదా. కనుక ఇప్పుడే చూసుకోండి, ఏదైనా ఎడిషన్ చేయాలంటే ఇప్పుడే బాబాకు చెప్పండి, బాబా, ఇక్కడ కొంచెం తక్కువగా ఉంది అని చెప్పండి. పిల్లలు ఎందులో సంతోషంగా ఉంటారో బాబా కూడా అందులో సంతోషంగా ఉంటారు. మంచిది. ఎప్పుడైతే బాబాకు మనస్ఫూర్తిగా, బాబా, ఈ స్థానాన్ని మేము చూస్తాము అని చెప్తారో అక్కడకు బాబా కూడా తప్పకుండా తీసుకువెళ్తారు. కొంతమంది అలసిపోవచ్చు లేదా ఇంకేదైనా జరగవచ్చు, కానీ వారిని 5 నిమిషాలు ఎవరైనా యోగి పిల్లలు కలిస్తే, వారికి లక్ష్యం ఇస్తే వారిలో శక్తి నిండుతుంది, అప్పుడు మధ్యలోనే వెళ్ళిపోరు. ఎంతమంది బయలుదేరారో అంత మందైతే చేరుకోవాలి కదా.

మీరు కూడా ఎక్కడ రాజ్యం చేస్తారు? ఢిల్లీ ముఖ్యమైనది కదా. ఇక్కడ మేము రాజ్యం చేస్తాము అని అనిపిస్తుంది కదా. మన రాజ్యం తయారవుతుంది. ఇదంతా ఎందుకోసం జరుగుతుంది? ప్రకృతి కూడా మన కోసం తయారవుతుంది. ప్రకృతి కూడా వీరి కోసం సహయోగిగా అవ్వడాన్ని బాప్‌దాదా చూసారు. ఈ పిల్లలు మంచి శ్రమ చేస్తున్నారు. సహాయం చెయ్యడంలో, అర్థం చేయించడంలో అందరూ బాగా కష్టపడుతున్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా, ఈ షికారుతో అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నవారు చేతులెత్తండి. చేతులైతే ఎత్తుతున్నారు. ఏది ఏమైనా కానీ బాప్‌దాదా తోడుగా ఉన్నారు అన్నది అద్భుతమైన విషయము. బాబాకు కూడా పిల్లలతో మజా వస్తుంది. పిల్లలు కూడా సంతోషిస్తున్నారు, అసలైతే ఇంతమంది ఉండలేరు కానీ బాప్‌దాదా ప్రోగ్రాము తయారు చేసారు కనుక ప్రతి ఒక్కరూ ప్రతి స్థానాన్ని చూడండి. రాజధానిని చూసిన సంతోషం ఉంటుంది కదా. ఇక్కడ రాజ్యం చేస్తాము. ముఖ్యమైన రాజధానిని చూస్తే అంతా చూసినట్లే. అందరికీ తిరగాలని ఉంటుందని బాబాకు తెలుసు కానీ మధ్యలో అందరికీ విశ్రాంతిని కూడా ఇస్తారు. అలసటతో ఎక్కువ తిరగలేరు. కానీ చూడవలసిందే, తమ ఆసక్తితో, ఇష్టంగా కనుక చూస్తే షికారు చెయ్యడంలో అలసట తక్కువ ఉంటుంది.

మీరందరూ ఢిల్లీలో రాజ్యం చేసేవారు, వారైతే భాషణ మొదలైనవి చెయ్యడానికి వస్తారు, అందులో ఎంత క్వాలిటీ ఉందో మీరు చూసారు. అందరికీ బాగా నచ్చింది! ఎక్కడ మీరు రాజ్యం చెయ్యబోతున్నారో దానిని ముందుగానే చూసేసారు. చూసారా? నచ్చిందా? అచ్ఛా.

**సేవ టర్న్ కర్ణాటక మరియు ఇండోర్ జోన్ వారిది:-** బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. అందరూ ఎంతో ప్రేమతో తమ రాజధానిని తయారు చేసుకుంటున్నారు. కొందరు తయారు చేసుకున్నారు, కొందరు తయారు చేసుకుంటున్నారు. మీ రాజ్యంలో ఏమేమి ఉంటాయో మీరు బాగా చూసుకోండి. ఏదైనా ప్రత్యేకంగా మిస్ అయి ఉంటే చెప్పండి. ఢిల్లీ నచ్చిందా? ఎందుకంటే తర్వాత రాజ్యం చెయ్యాలి కదా, అది కూడా ఢిల్లీలో చెయ్యాలి. ఎంతో సమయం నుండి కూర్చుని ఉన్నారు కనుక అలసిపోయి ఉంటారు. అందరూ మూడు నిమిషాలు కూర్చోండి మరియు వీడ్కోలు తీసుకోండి.

**గ్లోబల్ హాస్పిటల్ యొక్క సిల్వర్ జూబిలీ సంవత్సరం జరుగుతుంది:-** చాలా మంచిది. ఇప్పుడు ఏమి చెయ్యాలి?

**40 దేశాల నుండి 400 మంది డబుల్ విదేశీయులు వచ్చారు:-** అందరూ మౌంట్ ఆబూ అయితే చూసారు కదా. కానీ, ఈరోజు ఈ హాలులో ప్రోగ్రాము జరుగుతుంది అని ఇప్పటివరకు మీరు ఏదైతే వింటూ వచ్చారో, ఇప్పుడు మీరు దానిని చూసారు, మీరు చూసింది ఇక మీ ముందుకు వస్తుంది. చూసినది ముందుకు వస్తుంది. అలా చూస్తే మజా కూడా వస్తుంది. ఇప్పుడు ప్రోగ్రాము తయారవ్వలేదు, అవ్వాలి. కానీ ఈ హాలులోనే అన్ని అఫిషియల్ ప్రోగ్రాములు జరుగుతాయి.

(మోహిని అక్కయ్య చాలా గుర్తుకు వస్తున్నారు, వారు ఎక్కడ ఉన్నారు అని మున్ని అక్కయ్య బాప్‌దాదాను అడిగారు) ఇప్పుడు వారు సేవ చేస్తున్నారు. అచ్ఛా.

**"అందరి మనసు చిత్రంలో మొదటి అవ్యక్త మిలనపు స్మృతులు నిండి ఉన్నాయి, అందరి ముఖములో, హృదయములో నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అని ఉంది"**

ఓం శాంతి. ఈ రోజు బ్రహ్మాబాబా ఎక్కువగా గుర్తుకు వస్తారు. ఈ రోజే అవ్యక్త రూపంలో బాప్‌దాదా మిలనము యొక్క సూక్ష్మవతనం పాత్ర జరిగింది. అందరి ముఖాలలో బాప్‌దాదా మూర్తి స్పష్టంగా ప్రత్యక్షమయింది. అందరి నోటి నుండి మా బాబా, మా బాబా మమ్మల్ని కలుసుకుంటున్నారు అని వెలువడింది. పిల్లలంతా అవ్యక్తంగా కలుసుకున్నది ఆ రోజునే. ఎలా అయితే ఇప్పుడు మీరంతా బాబాను కలుసుకుంటున్నారో, ఆ రోజున, అవ్యక్త రూపంలో తండ్రి పిల్లలను కలుసుకున్న మొదటి రోజు. అందరి మనసులలో ఆ రోజు, అవ్యక్త మిలనము నాడు, అవ్యక్త రూపంలో మిలనము కూడా జరిగింది. అవ్యక్త రూపంలో బాబా నయనాలలో అవ్యక్త మిలనము యొక్క మొదటి రోజు. అందరి హృదయాలలో అవ్యక్త మిలనపు ఈ దృశ్యాలను చూసాము. అందరూ అవ్యక్త మిలనపు దివసాన్ని జరుపుకున్నారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క లీల ఉంటుంది. ఈ అవ్యక్త దివసము చాలా ప్రియంగా అనిపిస్తుంది. వ్యక్త దేశంలో ఉంటున్నప్పటికీ అవ్యక్త మిలనము, అవ్యక్త దివసము, అవ్యక్త దృశ్యాలు నలు వైపుల అందరి నయనాలలో ఉన్నాయి. ఇటువంటి అవ్యక్త మిలనపు సభలో, అవ్యక్త రూపంలో బాబా మరియు పిల్లల మిలనపు దివసము జరుపుకోబడుతుంది. అందరి నోటి నుండి బాబా, ఓ బాబా, మధురమైన బాబా అని వెలువడుతుంది. సాకారంలో కూడా అవ్యక్త రూపాన్ని చూసారు. ఈ అవ్యక్త దివసమును మెజారిటీ అదే స్నేహం, అదే రూపంలో జరుపుకుంటున్నారు. అందరి హృదయాలలో ఈ అవ్యక్త మిలనము, సాకార రూపపు మిలనము, ఈ మధురమైన మిలనము మనసును ఆకర్షిస్తుంది. సాకారంలో కలిసిన వారికి ఇప్పుడు అదే మిలనము అవ్యక్త మిలనముగా జరుపుకోవడము చాలా మధురమైన అనుభవాలను గుర్తుకు తెప్పిస్తుంది. నా బాబా, మధురమైన బాబా... ఆ మిలనము గుర్తుంది కదా! మొదటి రోజున ఎవరు వచ్చారు? ఇంతమంది ఉన్న సభలో ఆ మిలనము జరుపుకోవడానికి ఎవరు వచ్చారో చేతులు ఎత్తండి.

చూడండి, ఆ మిలనపు దివసాన్ని ఎంతో మనస్ఫూర్తిగా జరుపుకున్నారు. ఇప్పుడు జరుపుకున్నది ఆ సమయంలో అందరూ వేచి చూసేవారు. ఇప్పుడిప్పుడే సాకారంలో బాప్‌దాదా మిలనము జరిపేవారు, ఇప్పుడిప్పుడే అవ్యక్త బ్రహ్మ రూపంలో మిలనము జరుపుతున్నారు. అందరూ ఆ రోజును గుర్తు చేసుకుంటున్నారు, అది అవ్యక్త బాబాకు మొదటి రోజు, అందరి నయనాలు మిలన దివసము, మొదటి రోజును జరుపుకుంటున్నాయి. ఎలా అయితే ఈ రోజు అవ్యక్త మిలనము జరుపుకుంటున్నారో అలాగే అవ్యక్త దివసము జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ మనసులలో అవ్యక్త మిలనపు సంతోషాలను జరుపుకుంటున్నారు. అందరి మనసు చిత్రంలో ఆటోమేటిక్‌గా ఆ రోజు గుర్తుకు వస్తుంది. పిల్లలను బాబా, బాబాను పిల్లలు ఏ రూపంలో కలిసి ఉండవచ్చు? ఆ రోజు గుర్తుకు వస్తుంది, ముందు కూర్చున్న పిల్లలు ఆ రోజులను గుర్తు చేసుకుంటున్నారు. తండ్రి మరియు పిల్లల ప్రత్యక్ష మిలనము గుర్తుంది, అలాగే వతనంలో ఇది మొదటి రోజు మిలనము కూడా అని గుర్తుకు ఉంది. ఇది కేవలం కొద్ది సమయపు మిలనమే, అందరి ముఖాలు ఎలా ఉన్నాయంటే ఈ రోజు మాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది అన్నట్లుగా ఉంది. మరి అందరూ ఈ రోజును, మిలనపు దివసాన్ని జరుపుకున్నారు. అందరి హృదయాలలో నా బాబా, నా బాబా, నా బాబా, నయనాలు చెమ్మగిల్లుతున్నాయి. ఇక్కడ కూర్చున్న మీ అందరికీ రెండు కళ్ళు ఉన్నాయి, కొంతమంది పాపం చూడలేరు కానీ బాబా కూడా పిల్లలను చూస్తున్నారు మరియు పిల్లలు కూడా బాబాను చూస్తున్నారు. ఇద్దరి నోటినుండి నా బాబా, నా బాబా, నా బాబా అని వెలువడుతుంది. ఆనాటి మిలనము ఎలా ఉండి ఉంటుందో మీరే ఆలోచించండి. ఆ రోజును మర్చిపోవడం కూడా కష్టమే. ఆ రోజును గుర్తు తెచ్చుకుంటే గుర్తుకు వస్తుంది. ఆ రోజు ప్రత్యేకంగా గుర్తు ఉంటుంది ఎందుకంటే నిరాకారం నుండి సాకారం, సాకారం నుండి సూక్ష్మ బ్రహ్మ రూపంలో బాబా పిల్లలందరినీ కలిసిన రోజు. ఆ దృశ్యమైతే అందరికీ గుర్తుంది కదా. కళ్ళ నీళ్ళు, కళ్ళు ఆ రోజును గుర్తు తెప్పిస్తున్నాయి. ఈ రోజు స్మృతికి చాలా ప్రత్యేకమైన రోజు అని అందరి హృదయాలు చెప్తున్నాయి. ఆ రోజు అవ్యక్త మిలనంలో పిల్లలు తండ్రిని కలుసుకుంటున్నప్పుడు పూర్తి సభ యొక్క పరిస్థితి ఎలా ఉండిందో ఆలోచించండి! అందరూ ఆనాటి స్మృతులలోకి వెళ్ళిపోయారు. అందరూ ఆ స్మృతులలో మునిగి ఉన్నారు, ఆ రోజు అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. అప్పుడు వచ్చిన వారికైతే చాలానే గుర్తు ఉంటుంది, ఆ

స్మృతి చాలా లోతైనది. అందరి నయనాలలో గంగ, జమున నదులు ప్రవహిస్తున్నాయి. ఈ రోజు ప్రత్యేకమైనది. మేము ఎలా ఉంటాము అని అందరూ ఆలోచించారు! బాబాకైతే తెలుసు. ఇది ప్రియమైన రోజు, ఏడ్చే రోజు కాదు అని బాబా అన్నారు. ప్రేమ స్వరూపము ఎలా ఉంటుంది అని చూపించే దృశ్యాన్ని చూపించారు. అందరూ తమ హృదయ ప్రేమను ప్రకటించారు. అచ్ఛా.

**సేవ టర్న్ ఢిల్లీ మరియు ఆగ్రా వారిది, 15 వేల మంది అక్కడినుండి వచ్చారు, మొత్తం 22000 మంది:–** మంచిది, ఇప్పుడు మిలనానికి వచ్చినవారు నిల్చోండి, మిగతా వారంతా కూర్చోండి. మంచిది, బాప్‌దాదా ప్రత్యేకంగా చేతులు ఎందుకు ఎత్తించారంటే వచ్చిన వారంతా మిలనము అయితే జరుపుకున్నారు కదా. అందరూ మిలనము జరుపుకున్నారు కదా! మిలనము మీకు హోమ్‌వర్కును కూడా ఇచ్చింది. ఇక మీదట ఏమి చెయ్యాలి అని కూడా వినిపించాము. మరి చూడండి, బాబాకు ఎంతగా పిల్లల శుభ దివసము గుర్తుంటుందో! ఎవ్వరినీ మర్చిపోరు, భిన్న భిన్న రూపాలలో జరుపుకుంటూ ఉంటారు కానీ మేము మరియు బాబా, ప్రతి రోజు యొక్క విశేషతను మర్చిపోలేరు. ప్రతి రోజు యొక్క విశేషతను గుర్తు చేయిస్తుంది. భిన్న భిన్న సమయాలలో జరిగిన లీలలు, ఆ దివ్య లీలలు, ఒకసారి ఒక లీల, మరోసారి మరో లీల, ఇవైతే అందరూ చూసే ఉంటారు.

**డబుల్ విదేశీయులు 30 దేశాల నుండి 300 మంది వచ్చారు:–** అందరూ సమీపంగా వచ్చారు. బాబాకు ఎంతమంది గుర్తుంటారు! పిల్లలు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క సమయంలో వస్తారు కానీ గుర్తుకు రాగానే చేరుకున్నవారి ఆట చాలా అద్భుతమైనది. వస్తారు, వచ్చి కలుసుకుని తమ మనసులోని మాటలను దిలారాముని ఎదుట ఉంచుతారు, వెళ్ళిపోతారు కానీ ఈ మాటలు గాఢమైన హృదయపూర్వక మాటలు కదా! పూర్తి సభ వాయుమండలం, హాల్ వాయుమండలం స్మృతి అనే గోడలతో అలంకరింపబడి ఉన్నట్లుగా కనిపిస్తుంది. అన్ని గోడల పైన "నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా" అని వ్రాసి ఉంది, చాలా మంచి డిజైన్‌తో వ్రాసి ఉన్నట్లుగా కనిపిస్తుంది. మీకు కనిపించిందా? కనిపించింది కదా! ఎవరికైతే కనిపిస్తుందో వారు చేతులెత్తండి. మీరు కూడా మీ ప్రేమకు గుర్తులను చూసారు, చూసినది స్మృతిచిహ్నంగా అయిపోయింది. స్మృతి దివసాన్ని ఎప్పుడూ స్మృతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు, ఆ రోజులే స్మృతిచిహ్నంగా అయిపోయాయి.

**దాదీలతో:** సభను చూసారా (బాబాను చూసాను) బాబాను చూస్తే అంతా చూసినట్లే. అందరి హృదయాలను ప్రేమ ఊయలలో ఊగించారు. అందరి ముఖాలను చూడండి, ఇప్పుడు అందరూ ఊగుతున్నారు. అందరూ ఎక్కడ కూర్చున్నారు! అందరూ ఊయలలో కూర్చున్నారు, ఊయలలో. అందరూ తమ మనసులలో బాబా, బాబా అని అంటున్నారు. లేకపోతే గొడవగా ఉంటుంది. ఇప్పుడు అందరి మనసులలో ఏమి జరుగుతుంది! బాబా, బాబా, బాబా. మంచిది కదా. బాబా కూడా పిల్లల ప్రేమను చూసి సంతోషిస్తారు, ఎంత ప్రేమ వీరి మనసులలో ఉంది, ఎంతగా మనస్ఫూర్తిగా వర్ణన చేస్తారు అని బాబా సంతోషిస్తారు. చూడండి, బాప్‌దాదా మనసు ఏమి చెప్తుంది! చెప్పండి, మీరు చెప్పకపోతే బాబా వినిపిస్తారు. అందరి ముఖాలు చెప్తున్నాయి. అందరూ దూర దూరంగా ఉన్నారు, అర్థం చేసుకోలేకపోయారు కానీ ప్రతి ఒక్కరూ తమ మనసులలో చెప్తున్నారు. మనసు మాటలు బాప్‌దాదా వద్దకు ముందుగా చేరుకుంటాయి. అందరి ముఖాలను ఫోటోగ్రాఫర్ ఆ చిన్నదానిలో(కెమెరాలో) బంధిస్తాడు. కొంతమంది ముఖం వాడిపోయినట్లుగా ఉంటుంది, ఏమి ఆలోచిస్తుంటారో మరి! కానీ సదా హర్షితంగా ఉండే పిల్లలు బాబాకు కనిపిస్తారు. మనసులో మిలనము యొక్క చిత్రాలు ఎప్పటికీ ఉంటాయి. ఇది ప్రత్యేకంగా మిలన్ దివసము అని మీరు పెట్టుకుంటారు కదా.

**రతన్‌మోహిని దాదీ గారితో:** ఆరోగ్యం చక్కబడుతుంది కదా.

బాబా మమ్మల్ని కలుస్తున్నారు అని అనుకుంటే మీకు కలుస్తున్నారు అన్న ఫీలింగ్ కలుగుతుంది. బాబా సూక్ష్మంగా అయితే దూరంగా ఉన్నారు కానీ సూక్ష్మంలో బాప్‌దాదా ముఖము మనసులో నిండి ఉండాలి. మనసులో అయితే ప్రతి ఒక్కరూ ఉండగలరు కదా. ఏమి జరిగినా కానీ, గాలివాన వచ్చినా, తుఫాను వచ్చినా, ఏమి జరిగినా కానీ హృదయపు మిలనము, హృదయ స్థితి, హృదయ భోజనము అన్నీ ఎంతో ప్రేమతో స్వీకరించబడతాయి. అందరూ సంతోషిస్తున్నారు. అచ్ఛా.

05-12-16 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

## అవ్యక్త మిలనము కోసం అవ్యక్త స్థితిని తయారు చేసుకునేందుకు విధులు

1. అవ్యక్త స్థితిని తయారు చేసుకునేందుకు ప్రతి ఆత్మ పట్ల శుభ భావన మరియు శ్రేష్ఠ భావాన్ని ధారణ చేసుకోవడం పై విశేష అటెన్షన్ ఉంచండి. అశుభ భావాన్ని తమ శుభ భావంతో పరివర్తన చెయ్యండి. అశుభ భావనను మీ శుభ భావనతో పరివర్తన చెయ్యండి.

2. అవ్యక్తము అంటే అర్థము – వ్యక్త భావము మరియు వ్యక్త భావన నుండి అతీతంగా ఉండటము. సర్వులపట్ల కళ్యాణకారి భావన, సదా స్నేహము మరియు సహయోగమునిచ్చే భావన, ధైర్యం–ఉల్లాసాలను పెంచే భావన, నాది అన్న భావన మరియు ఆత్మిక స్వరూపపు భావన. ఇటువంటి సద్భావనను ఉంచడమే అవ్యక్త స్థితిని తయారు చేసుకునేందుకు ఆధారము.

3. తమ ప్రతి సంకల్పాన్ని, ప్రతి కార్యాన్ని అవ్యక్త బలంతో అవ్యక్త రూపం ద్వారా వెరిఫై చేసుకోండి. బాప్‌దాదాను అవ్యక్త రూపంతో సదా సమ్ముఖంగా, తోడుగా పెట్టుకుని ప్రతి సంకల్పం, కార్యాన్ని చెయ్యండి. ఈ "తోడు" మరియు "తోడుగా ఉండేవారు(సహవాసి)" అనుభవము బాబా సమానంగా సాక్షిగా అనగా అతీతంగా మరియు ప్రియంగా చేస్తుంది.

4. అవ్యక్త స్థితిలో ఉండటము అనగా తమ ఫరిశ్తా స్థితిలో ఉండటము. దేహము, సంబంధాలు, పదార్థాలు వేటి ఆకర్షణ క్రిందకు తీసుకురాకూడదు. ఈ తనువు, మనసు, ధనము అంతా నీదే అని ప్రతిజ్ఞ చేసిన తర్వాత దేని ఆకర్షణ ఉండాలి? ఫరిశ్తాగా అవ్వడానికి ఈ ప్రాక్టికల్ అభ్యాసమును చెయ్యండి, ఇదంతా సేవ కోసమే, అమానతు, నేను నిమిత్తుడిని.

5. అవ్యక్త స్థితిని అనుభవం చేసుకోవడానికి, "తక్కువ ఆలోచించండి, కర్తవ్యము అధికంగా చెయ్యండి." అన్ని చిక్కులను సమాప్తం చేసి ఉజ్జ్వలంగా అవ్వండి. పాత విషయాలు మరియు పాత సంస్కారాలు అనే అస్థికలను సంపూర్ణంగా సాగంలో కలిపేయండి. పాత విషయాలను పాత జన్మ విషయాల వలె మర్చిపోండి.

6. ఈ బుద్ధి అనే పాదము పృథ్విపై ఉండకూడదు. ఫరిశ్తాల పాదాలు నేల మీద నిలవవు అని అంటారు కదా, అలా బుద్ధి ఈ దేహము అనే పృథ్వి అనగా ప్రకృతి యొక్క ఆకర్షణ నుండి అతీతంగా ఉండాలి. ప్రకృతిని అధీనం చేసుకునే వారిగా అవ్వండి, అధీనులుగా కాదు.

7. అవ్యక్త స్థితిని అనుభవం చేసుకునేందుకు తమ ఆకర్షణ త్రాళ్ళను పరిశీలించుకోండి. బుద్ధి ఎక్కడైనా సూక్ష్మ దారాల మధ్యన చిక్కుకుని ఉన్నదా? ఎటువంటి సూక్ష్మ బంధనం కూడా ఉండకూడదు, తమ దేహంపై కూడా ఆకర్షణ ఉండకూడదు, ఇటువంటి స్వతంత్రులుగా అనగా స్పష్టంగా అవ్వడానికి అనంతమైన వైరాగిగా అవ్వండి అప్పుడు అవ్యక్త స్థితిలో స్థితులవ్వగలరు.

8. సంపూర్ణ ఫరిశ్తా లేక అవ్యక్త ఫరిశ్తా అన్న డిగ్రీ తీసుకోవాలంటే సర్వ గుణాలలో ఫుల్‌గా అవ్వండి. నాలెజ్‌ఫుల్‌గా ఉండటంతో పాటు నమ్మకస్తులుగా, శక్తిశాలిగా, విజయిగా అవ్వండి. ఇప్పుడు సున్నితమైన ఈ పరిస్థితులలో సున్నితంగా నడుచుకోవడాన్ని విడిచిపెట్టి వికర్మలు మరియు వ్యర్థ కర్మలను తమ వికరాల రూపంతో (శక్తి రూపం) సమాప్తం చెయ్యండి.

9. ఈ స్థూల దేహంలో ప్రవేశించి కర్మేంద్రియాలతో పని చేస్తున్నట్లుగా అభ్యాసం చెయ్యండి. అవసరమైనప్పుడు ప్రవేశించండి, అవసరమైనప్పుడు అతీతమైపోండి. ఒక్క సెకండులో ధారణ చెయ్యండి, ఒక్క సెకండులో దేహ భానాన్ని విడిచి దేహిగా అవ్వండి.

10. అమృతవేళ లేచినప్పటి నుండి ప్రతి కర్మ, ప్రతి సంకల్పం మరియు ప్రతి మాటలో రెగ్యులర్‌గా అవ్వండి. ఒక్క మాట కూడా వ్యర్థంగా రాకూడదు. ఎలా అయితే పెద్ద మనుష్యులు మాట్లాడాల్సిన మాటలు ఫిక్స్ అయి ఉంటాయో అలాగే మీ మాటలు కూడా ఫిక్స్ అయి ఉండాలి.

11. మధ్యమధ్యలో సంకల్పాల ట్రాఫిక్‌ను స్టాప్ చేసే అభ్యాసం చెయ్యండి. ఒక్క నిమిషం కోసం సంకల్పాలను, అవసరమైనతే శరీరం ద్వారా జరుగుతున్న కర్మను ఆపి బిందు రూపాన్ని ప్రాక్టిస్ చెయ్యండి. ఈ ఒక్క సెకండు యొక్క అనుభవం రోజంతా అవ్యక్త స్థితిని తయారు చేసుకోవడంలో సహాయం చేస్తుంది.

12. సంకల్పాలను కంట్రోల్ చెయ్యడం వచ్చిన వారు అవ్యక్త స్థితిని ఎక్కువగా పెంచుకోగలరు. వ్యర్థంతో పాటు శుద్ధ సంకల్పాలను కూడా కంట్రోల్ చెయ్యడం రావాలి. పురుషార్థం లైన్‌లో ఏదైనా ఆటంకం ఉంటే దానిని తొలగించి లైన్ క్లియర్ చేసుకోవడము – ఈ సాధనతోటే అవ్యక్త స్థితి ప్రాప్తిస్తుంది.

13. అవ్యక్త బాబా వలె సదా వ్యక్త భావం నుండి అతీతంగా, అవ్యక్త దేశ స్మృతితో ఉపరామంగా అనగా సాక్షిగా అవ్వడం వలననే ప్రతి సమయము తోడును అనుభవం చేసుకోగలరు. సాక్షి స్థితిలో స్థితి అవ్వడము లేక అశరీరి ఆత్మను అని భావించడం వలననే శక్తి లభిస్తుంది.

14. అవ్యక్త స్థితిని పెంచుకోవడానికి ఏకాంతం పట్ల అభిరుచి పెంచుకోవాలి. ఐక్యతతో పాటు ఏకాంతప్రియులుగా కూడా అవ్వాలి. ఏకాంతం స్థూలంగానూ ఉంటుంది, సూక్ష్మంగానూ ఉంటుంది. ఏకాంతపు ఆనందాన్ని అనుభవించండి అప్పుడు బాహ్యముఖత మంచిగా అనిపించదు.

15. అంతర్ముఖి, ఏకాంతవాసిగా అయ్యే అభ్యాసాన్ని లక్ష్యంగా తీసుకుని తమ మనసు లగ్నంతో మధ్యమధ్యలో సమయాన్ని కేటాయించండి. ఎంతగా అవ్యక్త స్థితిలో స్థితులవుతూ ఉంటారో అంతగా మాట్లాడటము తగ్గుతూ ఉంటుంది. తక్కువ మాట్లాడటం వలన ఎక్కువ లాభాలు ఉన్నాయి అప్పుడు యోగ శక్తితో స్వతహాగా సేవ జరుగుతుంది.

16. బ్రహ్మబాబా సాధారణ తనువులో ఉన్నప్పటికీ పురుషోత్తముడిగా అనిపించేవారు. ఇప్పుడు అవ్యక్త రూపంలో కూడా సాధరణతలో పురుషోత్తమ దృశ్యము ఉంది, అలా ఫాలో ఫాదర్. చేసే పని సాధారణమైనదైనా స్థితి గొప్పగా ఉండాలి. ముఖంపై ఆ శ్రేష్ఠ జీవితపు ప్రభావము ఉండాలి అప్పుడు ముఖము అనే అద్దం ద్వారా మీ స్థితి కనిపిస్తుంది.

17. ఇప్పుడిప్పుడే ధ్వనిలోకి వస్తూ, చర్చిస్తూ, ఎలాంటి వాతావరణంలోనైనా సంకల్పం చెయ్యండి మరియు ధ్వని నుండి అతీతంగా, ఫరిశ్తా స్థితిలో స్థితులవ్వండి. ఇప్పుడే కర్మయోగి, ఇప్పుడే ఫరిశ్తా అనగా ధ్వని నుండి అతీతంగా అవ్యక్త స్థితి. అంతిమ సమయంలో నలు వైపుల ఉన్న వ్యక్తులు మరియు ప్రకృతి యొక్క అరుపులు, కదలికలతో వాయుమండలం ఉంటుంది. ఇటువంటి సమయంలో సెకండులో అవ్యక్త ఫరిశ్తా సో నిరాకారి అశరీరి ఆత్మను అన్న అభ్యాసంతోటే విజయులుగా అవ్వగలరు.

18. బాప్‌దాదా వ్యక్తంలోకి వచ్చినా కానీ అవ్యక్త రూపం, అవ్యక్త దేశం యొక్క అవ్యక్త ప్రవాహంలోనే ఉంటారు. అదే పిల్లలకూ అనుభవం చేయిస్తారు. మీరు కూడా తమ అవ్యక్త స్థితి యొక్క అనుభవాన్ని ఇతరుల చేత చేయించండి. అవ్యక్త స్థితిలో స్థితి అయ్యి వ్యక్త భావంలోకి రండి. శరీరంలో ఉంటూ కూడా ఎంతగా ఉపరామ స్థితి వరకు చేరుకోవాలంటే దేహము మరియు దేహి వేరుగా అనిపించాలి. ఇదే యోగానికి ప్రాక్టికల్ సిద్ధి. మాట్లాడుతూ–మాట్లాడుతూ అతీతతనము ఆకర్షించాలి, మాటలు వింటూ కూడా విననట్లుగా ఉండాలి, ఇటువంటి ఫీలింగ్ ఇతరులకు రావాలి.

**"దిల్‌వాలా ఒక్కరు, దిల్‌వాలాలు అనేకులు, అందరి హృదయాలలో నా బాబా నిండి ఉన్నారు. ఈ సుఖమయ జీవితంలోనే మజా ఉంది, ఏమి జరిగినా కానీ సూచన లభించిన వెంటనే ఏకరస అవస్థలో స్థితి అయ్యే అభ్యాసం చెయ్యండి. ఆజ్ఞ అనుసారంగా అతీంద్రియ సుఖంలో ఇమిడిపోండి"**

ఓం శాంతి. అందరి మనసులలో ఎవరు నిండి ఉన్నారు? సభలో ఇంతమంది ఉన్నాకానీ అందరూ ఒక్క బాబా నుండి ఎంతో ప్రేమతో దృష్టి తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరి దృష్టిలో బాబా ఉన్నారు. పిల్లలు అతి స్నేహ రూపంలో ఉన్నారు. అందరి హృదయాలు ఒకే మాటను పలుకుతున్నాయి – నా బాబా, నా బాబా. అందరూ ఎంతో ప్రేమతో తమ స్మృతిని అందిస్తున్నారు. ఎంతమంది కూర్చున్నాకానీ, ఎక్కడ కూర్చున్నాకానీ, అందరి హృదయాలలో ఒక్కటే స్మృతి, అదేమిటి? నా బాబా. అందరి హృదయాలలో ఏమి ఉంది? కేవలం నా బాబా. అందరి హృదయాలు బాబాపై ప్రేమ గీతాలు, కవితలతో నిండి ఉన్నాయి. అందరి హృదయాలలో ఒకే పాట మ్రోగుతుంది – వాహ్ నా హృదయపు బాబా! బాబా మరియు నేను, అందరి హృదయాలలో ఇదే ఉంది కదా! నేను మరియు నా బాబా. ఇద్దరే అయినా కానీ ఒక్కరిగా ఉన్నారు. అందరి హృదయాలలో బాబాయే నిండి ఉన్నారు. నా హృదయంలో ఎవరు ఉన్నారు అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోండి. అద్భుతం ఏమిటంటే, హృదయాలు అనేకమైనా కానీ అందులో నిండి ఉన్నది ఒక్కటే. చేతులు ఎత్తండి, మీ హృదయంలో ఎవరు నిండి ఉన్నారు? ఎంతమంది దిల్‌వాలాలు ఉన్నారు కానీ అందరి హృదయాలలో నిండి ఉన్నది ఒక్కరే. ఇదే అద్భుతము. అందరి హృదయాలలో ఒక్కరు ఉన్నారు. ఈ ఒక్కరు ఎంత ప్రియమైనవారంటే వారిని ఎంత మర్చిపోవాలని ప్రయత్నించినా కానీ మర్చిపోలేరు. స్మృతి పెరుగుతూనే ఉంటుంది. ఇంత పెద్ద సభ కూడా ఏమంటుంది? నా బాబా. అందరి హృదయాలలో ఒక్కరి స్మృతియే ఉంది, నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా. ఇందులో ప్రేమ ఎంత నిండి ఉంది! అందరి హృదయాలలో ఒక్క బాబాయే నిండి ఉన్నారు. ఎంతమంది కూర్చుని ఉన్నారు! కానీ అందరి హృదయాలలో నిండి ఉన్నది ఒక్కరే. వీరి హృదయంలో ఈ సమయంలో ఎవరు ఉన్నారు అని తెలుసా? మెజారిటీ హృదయాలలో ఒక్కరే నిండి ఉన్నారు. చాలామంది కూర్చుని ఉన్నా కానీ తమ హృదయాలలో బాబాను నింపుకున్న వారి సభ ఇది. అందరి హృదయాలలో ఎవరు ఉన్నారు? నా బాబా. బాబా ఎంత ప్రియమైనవారు? ఇంతమంది ఉన్నాకానీ మెజారిటీ అందరి హృదయాలలో బాబాయే నిండి ఉన్నారు. నా బాబా అన్నది హృదయంలో ఎంతగా నిండిపోయి ఉందంటే దానిని హృదయం నుండి వెలుపలకు తీసుకురావడమే కష్టంగా ఉంది. అందరూ ప్రేమతో ఏమని అంటారు, ఒకరినొకరు కలుసుకున్నప్పుడు ఏమంటారు? నా బాబా ఎలా ఉన్నారు, నా బాబా ఏమి చేస్తున్నారు! నా బాబా, నా బాబా. పాట కూడా ఉంది కదా – పాట పాడినా కానీ ఆ ఒక్కటే పాడుతారు. ఇక్కడ కూర్చున్న ఇంతమంది ముందు అందరి హృదయాలలో ఎవరు ఉన్నారు అంటే అందరూ నా బాబా, నా బాబా అని అంటారు. అందరూ పైకి చేతులెత్తండి. అందరూ చేతులెత్తితే ఈ దృశ్యం ఎంత మజాగా ఉంది. బయటకు పాట పాడకపోయినా కానీ, ఎందుకంటే బయటకు పాడితే పాడటంలో తేడా వస్తుంది. హృదయంలో అందరిదీ ఒకటేగా ఉంటుంది. అందరి హృదయాలు ఏమంటున్నాయి? నా బాబా, నా బాబా. అందరూ ఒక్క బాబాను గుర్తు చేస్తూ ఎంతో సంతోషిస్తున్నారు. చూడండి, అందరి ముఖాలు చూడండి. అందరి హృదయాలు ఒక్కటే పాట పాడుతున్నాయి – నా బాబా, మధురమైన బాబా. ఇన్ని హృదయాలు ఉన్నప్పటికీ అందరి హృదయాలలో ఎవరు ఉన్నారు? నా బాబా. ఎంత మజా వస్తుంది. ఏమి జరిగినా కానీ మన హృదయంలో నా బాబా, నా బాబా. ఇలా సదా నా బాబా సదా నా హృదయంలో ఉంటారు అని చూసుకుని అందరూ సంతోషిస్తున్నారు. సభలో ఇంతమంది కూర్చున్నా కానీ అందరి హృదయాలలో ఒక్కరే ఉన్నారు, అంతే కదా! అందరి హృదయాలలో ఎవరు ఉన్నారు? బాబా. హృదయంలో ఒక్కరే ఉన్నారు. మీరు కూడా నా బాబా అంటారు, వారు కూడా నా బాబా అంటారు, వారు కూడా నా బాబా అంటారు. ఎంత బాగుంది. మరి సదా అటువంటి హృదయంలో బాబా ఉండనే ఉంటారు. ఎవరు చూసినా కానీ ఏమి కనిపించాలి? నా బాబా కూర్చుని ఉన్నారు. నాలుగు వైపుల చూసినా కానీ ఎవరు కూర్చుని ఉన్నారు? నా బాబా.

నా బాబాను ఎంతగా దాచి పెట్టుకుని ఉండాలంటే ఎవ్వరూ ఇక దానిని బయటకు తియ్యలేకపోవాలి అని ఎప్పుడూ బాబా చెప్తూ ఉంటారు. అందరి ముఖాలు చూడండి, ఇప్పుడు కూర్చున్నవారి హృదయాలలో నా బాబా మాత్రమే ఉంది. అందరి ముఖాలు ఎలా ఉన్నాయో చూడండి! చిరునవ్వుతో ఉన్నాయి. ఎంతగానో లోలోపల నాట్యం

చేస్తున్నారు. నా బాబా, నా అన్నది వచ్చింది కదా, నా హృదయ బాబా. చెప్పడానికి కూడా ఎంత మధురంగా ఉంది! నా బాబా. ఇదే విధంగా ఏ పని చేసినా కానీ నా బాబాను మర్చిపోవద్దు. అందరి హృదయాలలో ఒక్కరే ఉన్నారు. కొంతమంది హృదయాలలో ఉండకపోవచ్చు కానీ వాస్తవానికి ఈ సభ ఎటువంటిది? హృదయంలో హృదయాభిరాముడు. అందరి హృదయాలలో చూస్తే ఎవరున్నారు? హృదయాభిరాముడు. ఏమి జరిగినా కానీ ఇలాగే నా బాబాను హృదయంలోనే నింపుకుని ఉండాలి అని బాబా ఆశిస్తున్నారు. అందరి హృదయాలలో ఏముంది? పూర్తి సభలో ఉన్న వారందరి హృదయాలలో ఇప్పుడు ఎవరు ఉన్నారు? మధురమైన బాబా. హృదయంలో కేవలం ఒక్క హృదయాభిరాముడిని నింపుకున్నవారి సభ ఇది. హృదయాభిరాముడు ఒక్కరు, దిల్‌వాలాలు అనేకులు. అందరి హృదయాలలో ఒక్క బాబాయే నిండి ఉన్నారు. ఎవరు ఏమన్నాకానీ, హృదయంలో మరొకరు ఉంటే వారు నిలువలేరు. నా బాబా. అందరి హృదయాలలో ఒక్కరే ఉండటం ఎంత మజాగా ఉంది. వాతావరణం ఎంతో సుఖప్రదంగా, అతీంద్రియ సుఖంతో ఉన్నవారి సభను చూడాలంటే చూడండి. ఏది జరిగినా కానీ అందరి మనసుల నుండి వాహ్ బాబా వాహ్ అనే వెలువడుతుంది. అందరి హృదయాలలో ఎవరు ఉన్నారు! ఇంతమంది ఉన్నప్పటికీ, మధ్యలో మరెవరో ఉన్నాకానీ మెజారిటీ ఈ సమయంలో బాబా, బాబా అంటున్నప్పుడు అందరి హృదయాలలో ఒక్క బాబాయే ఉన్నారు. ఇందులో మజా ఎంత వస్తుంది! ఈ సభలోని వైబ్రేషన్లు ఎలా అనిపిస్తున్నాయి? ఒక్క బాబా స్మృతి. మీ హృదయంలో ఎవరున్నారు అని అందరినీ అడుగుతాము. నా బాబా అని అందరూ అంటారు. మరి మజాగా ఉంది కదా! సభ ఒక్కటే కానీ ఒక్కటిలో ఒకరు ఉన్నారు, ఒక్కటే సభ, ఒక్కరే ఇంద్రజాలికుడు. అందరి హృదయాలలో ఏ పాట వస్తుంది? వాహ్ నా బాబా వాహ్! చెప్పండి ఇప్పుడు. రోజూ ఉదయం తయారై బయటకు వెళ్ళేముందు, అన్ని కర్మలు చేస్తూ కూడా బాబా స్మృతి ఉంటుంది, కానీ ఒకవేళ తయారయ్యాక స్మృతి చేసి పని చెయ్యడానికి, లేక ఇంకేదైనా చెయ్యడానికి వెళ్తే ఎంతో మజా వస్తుంది. ఎవరికైనా ఇప్పుడు, సత్యయుగంలో కాదు, ఇప్పుడు బాబా స్మృతి లేకుండా ఉన్నదా? బాబా స్మృతిలో శ్రమించేవారు ఎవరైనా ఉన్నారా? చేతులెత్తండి. చూడండి, సభ ఎంతో మంచిగా అనిపిస్తుంది. ఇక్కడికి వచ్చి చూడండి, సభ ఎంతో అందంగా కనిపిస్తుంది. స్మృతి చెయ్యడంలో మజా ఉంది కదా. మజాయే ఉంది కదా. ఇక మనకు కావలసినది ఏమిటి? మీ హృదయంలో ఎవరు ఉన్నారు అని ఎవరైనా అడిగితే ఏమని చెప్తారు? బాబా. బాబాకు మీ మనసును ఇచ్చేసారు. ఎప్పుడు గుర్తు చేసుకున్నా నా బాబా. మరి ఒక్కరి స్మృతిలో మజా ఉంది కదా? మజా ఉంటుందా? ఎందుకంటే ఒక్కరి స్మృతియే కదా. గుర్తుకు వస్తారో లేదో అని అనడానికి అనేకులు లేనే లేరు. ఒక్క బాబా. ఈ స్మృతితో లభించనిది ఏమైనా ఉందా? ఎవరికి ఏది కావాలంటే అది, సంతోషం కావాలన్నా, గమ్మత్తులు కావాలన్నా అన్నీ లభిస్తాయి. అందరి హృదయాలలో సంతోషపు అలలు ఉన్నాయి ఎందుకంటే ఇప్పుడు సంతోష స్మృతులలో ఉండే సమయము. మరి ఒక్క క్షణంలో సంతోషం వచ్చేసిందా లేక శ్రమ పడవలసి వచ్చిందా? ఎంత ప్రేమ ఉన్నదో అంత కష్టపడవలసిన అవసరం లేదు. ప్రతి ఒక్కరూ తమ తమ సంతోషంలో ఉన్నారు. ఒక్కరి స్మృతి, ఒకే మన్మనాభవ, జీవితమంటే ఇలా ఉండాలి. ఇప్పుడు ఒక్క బాబాను మాత్రమే గుర్తు చెయ్యండి, మిగతా అంతటినీ మర్చిపోండి. మరి ఇదంతా సెకండులో చేస్తారు కదా. కష్టముందా! ఇప్పుడు ఓం శాంతి అని బాబా అంటే మీరంతా ఒక్క సెకండులో ఓం శాంతి స్వరూపంలో స్థితి అవ్వగలరా? అవ్వగలరా లేదా? ఒక్క సెకండులో చెప్పినప్పుడు, ఒక్క సెకండులోనే అన్నిచోట్ల నుండి సరే అన్న స్పందన రావాలి. కొంతమంది నుండి సరే అని, మరి కొంతమంది నుండి కుదరదు అని జవాబు వస్తే మంచిది కాదు. మన్మనాభవ అని బాబా చెప్పినప్పుడు అందరూ మన్మనాభవలో ఉండిపోవాలి. ఇది వీలవుతుంది కదా! ఇప్పుడిక పదండి స్మృతి యాత్రలో అని బాబా చెబితే సెకండులో చేరుకోవాలి. మరి ఇక్కడ కూర్చున్న వారంతా ఒక్క సెకండులో బాబా స్మృతిలో కూర్చోగలరా? అందరూ ఒక్కరి స్మృతిలో ఉంటే ఎంత మజా వస్తుంది! ఎంతటి సుఖప్రదమైన జీవితము, వాహ్! మా వర్తమాన జీవితము సుఖప్రదంగా ఉంది అని భావించేవారు చేతులెత్తండి. అచ్ఛా. ముందు, వెనక ఉన్నవారంతా మీ ముఖాన్ని చూసుకోండి, ఏముంది? ఎంత సమయం చెప్పినా ఇది చెయ్యగలరు, కాకపోతే అభ్యాసం కావాలి. ఇప్పుడు అందరూ ఒక్క సెకండులో కాదు, ఒక్క నిమిషంలో వాహ్ నా అతీంద్రియ సుఖమయ జవితము అని అనుకోవాలి. మరి ఇలా ఒక్క సెకండులో తమ అవస్థను తయారు చేసుకోవాలి అని బాబా అంటే చేసుకోగలరా? చేతులెత్తండి. అందరూ మీ చేతులను పొడవుగా ఎత్తండి. సభ ఎంత బాగా కనిపిస్తుందో ఇక్కడకు వచ్చి చూడండి. ఈ అభ్యాసము కావాలి. ఏమి జరిగినా కానీ, నొప్పి లేక ఇంకేదైనా జరిగినా కానీ మన ముఖంలో మార్పు రాకూడదు, చిరునవ్వుతో ఉండాలి. ఇటువంటి అభ్యాసము కావాలి. ఇప్పుడు

వెంటనే అతీంద్రియ సుఖంలో ఉండండి అని ఆర్డర్ లభిస్తే అందులో స్థితులవ్వగలరా? ఇప్పుడు రెండు నిమిషాలు అందరూ ఒకే రసంలో కూర్చోండి. అతీంద్రియ సుఖపు అలలో కూర్చుని చూడండి, ఎంతగానో మజా వస్తుంది. అతీంద్రియ సుఖపు ఊయలలో ఊగితే ఎంత సుఖం ఉంటుందో తెలుస్తుంది. ఏ విషయమైనా, ఏది ఎదురైనా ఈ సుఖాన్ని మర్చిపోవద్దు, ఇది వీలవుతుందా! వీలవుతుందా? వీలవుతుందో లేదో మీరు చెప్పండి. వీలవుతుంది ఎందుకంటే మన జీవితం ఎటువంటిది? మీ హృదయంలో ఎవరున్నారు అని మనస్ఫూర్తిగా స్వయాన్ని ప్రశ్నించుకోండి. మీ హృదయంలో ఏదైనా దుఃఖము, అశాంతి ఉన్నాయా? ఒకవేళ ఉంటే వాటి కారణాన్ని అడిగి తెలుసుకుని వాటిని సమాప్తం చేసెయ్యవచ్చు. నా పిల్లలు అని బాబా అంటారు. బాబా ఎప్పుడూ నా పిల్లలు అని అంటారు. మరి నా పిల్లలై ఉండి సంతోషంగా ఉండకపోవడం అన్నది వీలవ్వదు. నా పిల్లలు మెజారిటీ సంతోషంగా ఉంటారు. లోపల ఏదైనా దుఃఖం ఉంటే సత్యం చెప్పండి. అసలు మన జీవితం ఎటువంటిది! పరిచయం ఇచ్చేటప్పుడు ఏమని చెప్తారు? సుఖము, శాంతి, ప్రేమ ఇవి మన జీవితము. అంతే కదా? ఎప్పుడు కూడా ఈ నా జీవితం నాకు వద్దు అని అనుకోవద్దు. రెండో జీవితం ఎందుకు కావాలి? ఇప్పుడు ఇందులోనే ఉండాలి అని బాబా ఆజ్ఞ ఇచ్చినప్పుడు మీరు ఎందుకు విడిచిపెడ్తారు? ఈ సుఖమయ జీవితపు అవస్థ ఎప్పటికీ ఉండాలి. మెజారిటీ ఇలా ఉంటున్నాము అని భావించేవారు ఎంతమంది? వారు చేతులెత్తండి. చేతులైతే బాగా ఎత్తుతారు! పురుషార్థం చేస్తే ఏమంత పెద్ద విషయము! మనం మన అవస్థను ఎంత స్థితి చేసుకుంటే అంత అవుతుంది. అసలు యజమాని ఎవరు! మనమే కదా యజమానులం! కేవలం ఇందులో అటెన్షన్ కావాలి. అటెన్షన్ అక్కడ ఇక్కడ పెడితే అది కూడా షికార్లు చేస్తుంది. రోజంతా ఇది అనుభవం చెయ్యాలి ఎందుకంటే ఈ అభ్యాసం చాలా అవసరం. ఏవైనా పరిస్థితులు వచ్చినా కానీ, మీకు ఏకరస అవస్థ యొక్క సూచన లభించగానే అందులో నిలవాలి. ఈ అభ్యాసం రోజంతా, ప్రతి ఒక్కరూ అభ్యసించాలి. అచ్ఛా – ఒక గంట ఈ అవస్థలో కూర్చుంటే అదేమంత పెద్ద విషయము కాదు, నా అవస్థ కదా! ఒకవేళ కూర్చోలేకపోతే అది మన బలహీనత. ఇటువంటి స్థితిలో స్థితి అయ్యే ప్రయత్నం చేస్తే మీ జీవితం చాలా చక్కగా, మీకు సుఖమయ శయ్యపై పడుకున్నట్లుగా అనిపిస్తుంది. ఈ అభ్యాసం తప్పకుండా చెయ్యాలి. ఏమి జరిగినా కానీ నా అవస్థ నా చేతుల్లోనే ఉండాలి. మరి ఇంతమంది కూర్చుని ఉన్నారు, అటువంటి సమయంలో స్థితి నిలవగలిగిందా అని చూసుకోండి. మీ ఈ పురుషార్థం చూసుకోండి. వీరు కూడా ఉన్నారు, వీరు కూడా కూర్చుని ఉన్నారు అని ఆలోచించకండి. మీ చేతుల్లో ఉండాలి. స్థితిలో స్థితి అవ్వాలనుకుంటే అవ్వాలి కదా. అవ్వలేకపోతే దీనిని ఏమని అంటారు? యోగి? నెమ్మది నెమ్మదిగా ఈ అభ్యాసం జరిగితే, ఎప్పుడు కావాలంటే అప్పుడు స్థితి అవ్వాలి. స్థితి అయ్యే ప్రయత్నం రోజంతా చేస్తూనే ఉండవచ్చు. మీ చెకింగ్ మీరే చేసుకోండి. రోజంతా చెయ్యగలగడం అన్నది మీ చేతుల్లో ఉంది. మీ బుద్ధిని స్థితిపర్చుకోవడము మీ చేతుల్లో ఉంది. చెయ్యగలరు. ఇప్పుడు అందరూ కూర్చున్నారు కదా, మరి స్వయం మంచి స్థితిని అనుభవం చేసారా? ఎవరైతే చేసారో, మనస్ఫూర్తిగా చేసాము అని అన్నవారు చేతులెత్తండి. అచ్ఛా. చేతులైతే అందరూ ఎత్తారు. అచ్ఛా, కొందరిది తక్కువ ఉండవచ్చు, కొందరిది ఎక్కువ ఉండవచ్చు. కానీ ఎంత సమయం చెబితే అంత సమయం తప్పకుండా ఉండాలి. అందరూ ట్రయల్ వేసారు, ఈ ట్రయల్ వేస్తూ ఉండండి. ఏ సమయంలోనైనా ఈ అవస్థను ఎప్పుడు, ఎలా కావాలంటే అప్పుడు చేసేవారిని యోగేశ్వరుల వరుసలోకి తీసుకురావచ్చు. ఈ సమయంలో ఇటువంటి వాతావరణంలో కూడా నేను ఏ అవస్థను కావాలంటే ఆ అవస్థను తీసుకురాగలను అని అనుకునేవారు చేతులెత్తండి. చెయ్యగలరా? చేతులైతే చాలామంది ఎత్తారు. మంచిది, అలాంటప్పుడు ఎప్పుడు కావాలంటే అప్పుడు అర్ధగంట కూర్చోగలగాలి. ఈ అభ్యాసాన్ని మధ్యమధ్యలో మీ అంతట మీరే చేస్తూ ఉండాలి. కేవలం అటెన్షన్ కొంచెం ఇవ్వవలసి ఉంటుంది. ఎందుకంటే కంట్రోల్ ఆఫ్ మైండ్ (మనసు నియంత్రణ) స్థితితో ముందుకు వెళ్తూ ఉండాలి. ఇంతమంది కలిసి కూర్చున్నా కానీ అర్ధగంట, పావుగంట కోసం ఆజ్ఞ లభిస్తే, ఎప్పుడు ఎలా కావాలంటే అలా అంత సమయం స్వయాన్ని కంట్రోల్ చేసుకోగలగాలి, ఈ అభ్యాసం తప్పకుండా చెయ్యాలి. ఎప్పుడు ఏ అవస్థ అయినా ఉండవచ్చు కానీ ఆ అవస్థ కూడా ఎప్పుడు, ఎలా కావాలంటే అంత ఉండాలి. ఇప్పుడు రోజుల సమయం ఉంది కనుక ఇటువంటి సమయంలో కంట్రోల్ చేసుకోవాలంటే చేసుకోగలగాలి, ఈ ప్రాక్టీసు ఉండాలి. చెయ్యగలరు, ఇంత చెయ్యగలరా? ఇప్పుడు సాధారణ రూపంలో కూర్చున్నారు, ఇప్పుడు కంట్రోల్ యొక్క ఆర్డర్ లభిస్తుంది. అర్ధగంట మీరు ఈ అవస్థలో స్థితులవ్వాలి అంటే చెయ్యగలరా లేక పదే పదే అటెన్షన్ ఇవ్వవలసి ఉంటుందా? ఒకవేళ అది ఇచ్చినా కానీ అవసరమైనప్పుడు స్వయాన్ని నిలిపే విధంగా అభ్యాసం ఉండాలి. అలా మీరు ఆగమన్నప్పుడు ఆగే

విధమైన స్థితి ఎవరికి ఉంది, వారు చేతులెత్తండి. ఆపాలి అనుకున్నప్పుడు ఆగాలి. ఈ అభ్యాసం కూడా అవసరము ఎందుకంటే సమయం ఇప్పుడు ఎలా రానున్నదంటే, ఏ ఆర్డర్ లభిస్తే అది మీరు చెయ్యగలగాలి. ఆర్డర్ అంటే ఆర్డర్. అంతేకానీ ఇప్పుడు ఆర్డర్ లభిస్తే ప్రాక్టికల్‌లోకి వచ్చేసరికి సమయం పట్టకూడదు. ఈ ప్రాక్టీసు తప్పకుండా ఉండాలి. రోజంతటిలో మీరు ఎప్పుడు ఫ్రీ ఉన్నప్పుడు ఒకవేళ ఆర్డర్ చేస్తే ఆర్డర్ అమలు చేస్తారా! ఇటువంటి అవస్థ కోసం పురుషార్థం చెయ్యాలి. అభ్యాసం అవసరము. సరే, 10 నిమిషాలు కూర్చోవాలి అనుకున్నారు, 5 నిమిషాలు కూర్చోగలిగారు, ఏమి జరిగినా కానీ ఆర్డర్‌ను పాటించడం రావాలి. అలా ఇప్పుడు అవ్వగలదు అని మీరు భావిస్తున్నారా? అచ్ఛా.

**సేవ టర్న్ యు.పి, బనారస్, పశ్చిమ నేపాల్ వారిది, యు.పి నుండి 11 వేల మంది వచ్చారు. మొత్తం 23 వేల మంది వచ్చారు:-** అందరూ ఇటువంటి పురుషార్థం చేస్తున్నారా, చేస్తూ ఉండాలి కూడా ఎందుకంటే మనకు అభ్యాసం ఉంటే మనం ఇతరులకు చెప్పగలము. లేకపోతే చెప్పడానికి మనకు సిగ్గు అనిపిస్తుంది. కనుక ఈ అభ్యాసం ఉండాలి. ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా మనం పేపరు ఇవ్వవలసి రావచ్చు కనుక ఈ అభ్యాసం చెయ్యాలి. మరి అందరూ సంతోషంగా ఉన్నారా? చేతులెత్తండి. అభ్యాసం చేస్తూ చేస్తూ ఉంటే అంతా సహజమైపోతుంది. ఏదీ కష్టం కాదు. కేవలం చేస్తూ ఉండండి. ఎప్పుడైనా కొద్ది సమయమే లభించినా కానీ ఆ కొద్ది సమయంలో కూడా అభ్యాసం చెయ్యవచ్చు. ఇటువంటి అభ్యాసాన్ని విడిచిపెట్టవద్దు. ఈ అభ్యాసాన్ని మీకు మీరే చేస్తూ ఉండండి. ఎంత సమయం కావాలంటే అంత సమయంలో అభ్యాసాన్ని పూర్తి చెయ్యండి. ఇప్పుడైతే రోజంతటి అలసట ఉండవచ్చు, అందుకని బాప్‌దాదా చేయించడం లేదు. ప్రశాంతంగానే చెయ్యండి, కానీ చేస్తూ ఉండండి. ఎంత సమయం కావాలంటే అంత సమయం నెమ్మది నెమ్మదిగా అభ్యాసం చేస్తూ ఉండండి. అయిపోతుంది. బాబా వరదానము ఉంది.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు 50 దేశాల నుండి 600 మంది వచ్చారు:-** (చిన్న పిల్లలు పాట పాడుతున్నారు) పెద్దగా పాడండి ( మేరే సంగ్ సంగ్ చల్‌తే బాబా)

**దాదీలతో:-** మీరేమనుకుంటున్నారు, వీలవుతుందా? అటెన్షన్ పెడితే జరగనిది ఏమైనా ఉంటుందా? అన్నీ అవుతాయి కానీ దృఢ నిశ్చయం ఉండాలి. చెయ్యవలసిందే. ఇప్పుడు మొదలు పెట్టలేదు అనుకోండి, రేపు అకస్మాత్తుగా రేపటి నుండి ఒక గంట చెయ్యాలి అంటే చెయ్యగలరా? చెయ్యగలము అనుకునేవారు చేతులెత్తండి. కొద్దిమంది ఉన్నారు. ఏమీ ఫర్వాలేదు.

**బాబా, క్రొత్త సంవత్సరము (నిర్వైర్ అన్నయ్యతో):-** మీరు చెప్పండి. మీరు హ్యాపీ న్యూ ఇయర్ అంటే అందరూ చెప్తారు. అందరూ ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో చెప్పారు, చాలా మంచిది. హ్యాపీ న్యూ ఇయర్. (బృజ్‌మోహన్ అన్నయ్య ఇలా చెప్పారు - దాదీ జానకిగారి 101వ పుట్టినరోజు, వారి పుట్టినరోజును రేపు సాయంత్రం వేడుకగా జరుపుకోబోతున్నాము, దాదీ జానకి గారికి అందరి తరఫున చాలా చాలా అభినందనలు)

**రమేష్ అన్నయ్య (ట్రామా సెంటర్, శాంతివన్‌లో ఉన్నారు, బాప్‌దాదాకు వారి స్మృతిని అందించారు):-** రమేష్ అన్నయ్యకు నూతన సంవత్సర చాలా-చాలా స్మృతిని అందించండి. డాక్టర్లు ఇస్తున్న చికిత్సను కొనసాగించండి. వారు బాప్‌దాదా దృష్టిలో ఉన్నారు. బాప్‌దాదా శక్తి ఇస్తున్నారు.

**బాప్‌దాదా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు**

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు విని మంచిగా అనిపిస్తుంది కదా అందరూ లోలోపల సంతోషిస్తున్నారు. కాకపోతే సమయం ఎటువంటిదంటే అందరికీ ఆకలి వేసే సమయం, అందుకే వెళ్తున్నారు. ఇప్పుడు ప్రారంభమయ్యే నూతన సంవత్సరం కోసం మీ అందరికీ చాలా చాలా అభినందనలు. అందరికీ అభినందనలు లభించాయి. ఈ అభినందనలను అందరూ సంభాళించి పెట్టుకోండి, ఇతరులకు ఇవ్వండి.

(నిర్వైర్ అన్నయ్య - బాప్‌దాదా మనకు ఇచ్చిన ఈ అభినందనల కోసం మీ అందరి తరఫున బాప్‌దాదాకు కోటి కోటి ధన్యవాదాలు)

**దాదీ ఇలా అన్నారు -** బాబా మీ అందరికీ చాలా చాలా ప్రియస్మృతులను పంపారు. మీ అందరి తరఫున మేము కూడా బాబాకు అభినందనలు ఇస్తున్నాము.